ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ సోమవారం 26-02-2024 సంపుటి: 16 సంచిక: 341 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

ముహూర్తం: శ్రీ శుభకృతు నామ సంవత్సరం, శ్రావణమాసం - శుక్లపక్షం, తిథి : తదియ తె.4:17+వరకు, వర్జ్యం: రా.10:55 నుండి రా.12:38 వరకు, దుర్ముహూర్తం: సా.5:03 నుండి సా.5:54 వరకు, రాహుకాలం: సా.5:10 నుండి సా.6:46 వరకు, అమృత ఘడియలు: ఉ.11:43 నుండి మ.1.28 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో భాగమే..

**ఫరూక్ అబ్దుల్లా ఆసక్తికర వ్యాఖ్యలు**



నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా కశ్మీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ భారతదేశంలో భాగమేనని, ఎప్పటికీ అలాగే కొనసాగుతుందని అన్నారు. 'రాజ్యాంగం, జాతీయ ఐక్యత

మిగతా 2లో..

## విచారణకు రాలేను..

**సీబీఐకు కవిత లేఖ**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సీబీఐకు లెటర్ రాశారు. విచారణకు రాలేనని ఆ లేఖలో పేర్కొన్నారు. తనకు ఇచ్చిన 41ఏ నోటీసులు ఉపసంహించుకోవాలని కేంద్ర దర్యాప్తు సంస్థను ఆమె కోరారు. గతంలో తనకు సెక్షన్ 160 కింద నోటీసు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ తాజాగా 41ఏ సెక్షన్ నోటీసు ఇవ్వడంపై అభ్యంతరం తెలిపారు.

మిగతా 2లో..






# దేశానికి మోడీ ఎంతో సేవ చేశారు

### తెలంగాణ ప్రజలు మోడీ నాయకత్వం కోరుకుంటున్నారు
### ఆయుష్మాన్ భారత్ పేదలకు రూ.5లక్షల ఆరోగ్య భీమా
### కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి
### తూప్రాన్‌లో సాగిన బీజేపీ విజయ సంకల్ప యాత్ర

మెదక్ జిల్లా తూప్రాన్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలో దేశ వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం విజయ సంకల్ప యాత్రలతో రాష్ట్రమంతా ప్రయాణిస్తున్నామని పేర్కొన్నారు. దేశానికి మోడీ ఎంతో సేవ చేశారు.. టాయిలెట్ నుండి చంద్రయాన్ వరకు నరేంద్ర మోడీ చేయని అభివృద్ధి కార్యక్రమం లేదని కిషన్ రెడ్డి తెలిపారు. పేదలకు ఉచితంగా ఇళ్లు, గ్యాస్, బియ్యం అందించారని చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పేదలకు రూ.5లక్షల ఆరోగ్య భీమా అందించారు.. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామ పంచాయితీలలో అభివృద్ధికి కేంద్రం నిధులు ఇస్తుందని అన్నారు. ఏడాదికి రైతులకు మోడీ రూ. 6 వేల ఇస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ తో సహా దేశంలో

మిగతా 2లో..




### సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా కిషన్ రెడ్డి
### రెండోసారి సికింద్రాబాద్ నుంచి పోటీకి సిద్ధం
### తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్ విడుదల

తెలంగాణలో బీజేపీ ఎంపీ అభ్యర్థుల తొలి జాబితాను బీజేపీ అధిష్టానం విడుదల చేసింది. ఆరుగుర పేర్లను ప్రకటించింది. సిట్టింగ్ ఎంపీల్లో ముగ్గురికి మళ్లీ ఛాన్స్ దక్కింది. సికింద్రాబాద్ టిక్కెట్ సిట్టింగ్ ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి మళ్లీ టిక్కెట్ దక్కింది. ఆయన

మిగతా 2లో..

# పరిమిత.. భరోసా!!

### రైతు భరోసాకు సీలింగ్ పెట్టే యోచనలో సర్కారు..?
## ఐదు ఎకరాలా పది ఎకరాల..!
### ఐదెకరాలకే పరిమితం చేయాలని అధికారుల సూచన
### ఐటీ రిటర్న్ లు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలకు నో.?
### మార్గదర్శకాలరూపకల్పనలో వ్యవసాయ శాఖ అధికారులు బిజీ..!

**సర్కారు నిర్ణయం ఆధారంగా వచ్చే వానాకాలం నుంచే రైతు భరోసా! త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నివేదిక.? రైతులకు పంట పెట్టుబడికోసం ఆర్థిక సాయం అందించే రైతుభరోసా (రైతుబంధు) పథకానికి సీలింగ్ విధించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సాయాన్ని ఐదెకరాలకా లేదా పదెకరాలకా ఎంతకు పరిమితం చేస్తే బాగుంటుందన్న దానిపై తర్జనభర్జన పడుతోంది.**

కామారెడ్డి జిల్లా రామారెడ్డి (ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25) ఐదెకరాలకే పరిమితం చేస్తే బాగుంటుందని అధికారులు సూచిస్తున్నట్లు సమాచారం. అంతేగాకుండా ఆదాయ పన్ను చెల్లిస్తున్నవారు, రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సెలబ్రిటీలకు రైతుభరోసా ఇవ్వకూడదని భావిస్తున్నట్టు తెలిసింది. ఇటీవలి బడ్జెట్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధును పునఃసమీక్షిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ పథకంతో అనర్హులు కూడా లబ్ధి పొందుతున్నారన్నది కొత్త సర్కారు ఉద్దేశం. దీనికి అనుగుణంగా ఇప్పటికే వ్యవసాయ శాఖ

మిగతా 12లో..



# త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

## గత పదేళ్లుగా విద్యుత్ పాలసీ లేదు

### సింగరేణికే చెందాలని ప్రభుత్వం నిర్ణయం
### మరో రెండు గ్యారెంటీ పథకాల అమలు ప్రకటన చేస్తాం
### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 27న చేవెళ్ల సభలో మరో రెండు గ్యారెంటీ పథకాల అమలు ప్రకటన చేస్తామని తెలిపారు. మార్చి నెలలో 200 యూనిట్లు లోపు విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అంతేకాకుండా.. డ్వాక్రా సంఘాలకు త్వరలో వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పారు. 43,000 మంది సింగరేణి కార్మికులకు కోటి రూపాయల బీమా పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. కావలసినంత నాణ్యమైన విద్యుత్తు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం అన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పి భారీ ప్రాజెక్టులపై పంప్ స్టోరేజ్ కి ప్రణాళికలు చేస్తున్నామన్నారు. గత పదేళ్లుగా విద్యుత్ పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి ఎవరు రాలేదని తెలిపారు. త్వరలో కొత్త విద్యుత్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించబోతోందని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో సింగరేణిలో బొగ్గు పత్తిని 67 మిలియన్ టన్నుల నుంచి 100 మిలియన్ టన్నులకు పెంచుతాం.. రాష్ట్రంలోని బొగ్గు గనులన్నీ సింగరేణికే చెందాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సర్కులర్ జారీ చేసింది.. గత పదేళ్లుగా కనీస వేతన చట్టం లేక లక్షలాది కార్మికులు

మిగతా 2లో..

## అరేబియా సముద్ర తీరంలో ప్రధాని స్కూబా డైవింగ్

ప్రధాని మోదీ స్కూబా డైవింగ్ చేశారు. సముద్రం లోలోతుల్లోకి వెళ్లిన ఆయన.. ద్వారక మునిగిపోయిన ప్రాంతాన్ని సందర్శించారు. భారత సంస్కృతికి, ఆధ్యాత్మికతకు నెలవైన ఆ పురాతన స్థలి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నీటి అడుగున శ్రీకృష్ణ భగవానుడికి నెమలి పింఛాన్ని కూడా సమర్పించారు.

మిగతా 2లో..



### కొందరికే ఫ్రీ కరెంటు అంటూ
# మెలిక

### అప్పుడేమో అందరికీ 200 యూనిట్ల ఫ్రీ కరెంటు హామీ
### బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదు
### వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతాం
### రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదు
### లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నారు
### రేవంత్‌రెడ్డి పాత బుద్ధులు బయటకొస్తున్నయ్
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



అప్పుడేమో అందరికీ 200 యూనిట్లు ఫ్రీ కరెంటు ఇస్తామని రేవంత్‌రెడ్డి అన్నారని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా అచ్చంపేటలో నిర్వహించిన సమావేశంలో ప్రసంగించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

మిగతా 2లో..




# సంపాదకీయం

## విద్యుత్ కోతలతో నిత్యం కష్టాలు

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. గత ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరొగట్టింది. లోపాలు బయటకు రాకుండా...లోపాల వార్తలను ప్రచురించకుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు..ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియచేస్తోంది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్ప చేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తున్నారు. నిజానికి విద్యుత్ బిల్లులు....విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం ఆందోళన కలిగిస్తోంది. దీనిని కొత్తగా వచ్చిన ప్రభుత్వం సవరించాల్సి ఉంది. గత ఏడాది నుంచే ఈ డెవలప్‌మెంట్ చార్జీలు కట్టాలంటూ బిల్లుల కింద సూచించినప్పటికీ వినియోగదారులు గమనించలేకపోతున్నారని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. దీనికి సంబంధించి బిల్లుల్లోనే కలిపి ప్రస్తుతం ఇవ్వడంతో బిల్లులు అధికంగా వచ్చాయంటున్నారు. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగదారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయిం చారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. డెవలప్‌మెంట్ చార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టలు తప్పడం లేదు. వారబంది అమలు చేస్తుండటం వల్ల పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరా లకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి.

## అరేబియా సముద్ర తీరంలో ప్రధాని స్కూబా డైవింగ్

మొదటిపేజీ తరువాయి..

నీటిలో మునిగిన ద్వారకా నగరంలో పూజలు చేయడం దివ్యానుభవమని మోదీ ట్వీట్ చేశారు. తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో రెండు రోజుల పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం (ఫిబ్రవరి 25) దేవభూమి ద్వారకలోని పంచకుయ్ బీచ్‌లో అరేబియా సముద్ర తీరంలో స్కూబా డైవింగ్ చేశారు. బేట్ ద్వారకా ద్వీపం సమీపంలోని ద్వారక తీరంలో స్కూబా డైవింగ్ నిర్వహిస్తారు. ఇక్కడ ప్రజలు పురావస్తు శాస్త్రవేత్తలు త్రవ్విన పురాతన ద్వారక నీటి అడుగున అవశేషాలను చూడవచ్చు. ద్వారకలోని శ్రీకృష్ణుడి ఆలయంలో కూడా ప్రధాని మోదీ ప్రార్థనలు చేశారు. అంతకుముందు, దేవభూమి ద్వారక జిల్లాలోని బేట్ ద్వారకా ద్వీపాన్ని ఓఖా ప్రధాన భూభాగాన్ని కలుపుతూ అరేబియా సముద్రంపై దేశంలోనే అతి పొడవైన తీగల వంతెన 'సుదర్శన్ సేతు'ను ప్రధాని ప్రారంభించారు. తర్వాత బేట్ ద్వారకలోని శ్రీకృష్ణుని ఆలయంలో కూడా ఆయన ప్రార్థనలు చేశారు. కాగా ప్రధాని ప్రతిష్టాత్మక కార్యక్రమం మన్ కీ బాత్. ప్రతి నెలా చివరి ఆదివారం వివిధ అంశాలపై మోదీ ప్రసంగిస్తున్నారు. ఈ ప్రోగామ్ కు ఎంతో ఆదరణ ఉంది. ఇప్పుడు ఎన్నికల సమయం ఆసన్నమైంది. మార్చిలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 3 నెలలు మన్ కీ బాత్ కార్యక్రమం ఉండదు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ స్వయంగా ప్రకటించారు. తాజాగా మన్ కీ బాత్ 110వ ఎపిసోడ్ నిర్వహించారు. ఈ ప్రసంగంలో మోదీ లోక్ సభ ఎన్నికల అంశాన్ని ప్రస్తావించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నందున మన్ కీ బాత్ ను నిలిపివేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు మన్ కీ బాత్ 110 ఎపిసోడ్‌లు మోదీ నిర్వహించారు. ప్రభుత్వంతో ఎలాంటి ప్రమేయం లేకుండా ఈ ప్రోగామ్ నిర్వహించామని ప్రధాని తెలిపారు. దేశ సామూహిక శక్తి, విజయానికి ఈ కార్యక్రమం అంకితమన్నారు. మన్ కీ బాత్ దేశ ప్రజల ప్రోగామ్ అని మోదీ చెప్పుకొచ్చారు. ప్రజల కోసం ప్రజలచేత రూపుదిద్దుకుందని వివరించారు. మన్ కీ బాత్ 111వ ఎపిసోడ్ అంశాన్ని ప్రస్తావించారు. ఆ ఎపిసోడ్ కు ఎంతో ప్రత్యేకత ఉంటుందని పేర్కొన్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల సమయంలోనూ మన్ కీ బాత్ ప్రోగామ్ కు బ్రేక్ ఇచ్చారు.



## దేశానికి మోడీ ఎంతో సేవ చేశారు

మొదటిపేజీ తరువాయి..

అనేక చోట్ల ఉగ్రవాద దాడులు జరిగేవి.. దేశాన్ని మోడీ శాంతియుత దేశంగా మార్చారని తెలిపారు. పాక్ ఉగ్రవాదుల ఆటకట్టించారు.. పదేళ్లుగా దేశం శాంతియుతంగా ఉంది.. దేశంలో అందరూ సంతోషంగా ఉంటున్నారు.. దానికి కారణం మోడీనేనని కిషన్ రెడ్డి తెలిపారు. దేశం మొత్తం మోడీ ప్రధాని కావాలని కోరుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో 17 సీట్లను గెలిచే ప్రయత్నం చేస్తు్నం.. తెలంగాణ ప్రజలు మోడీ నాయకత్వం కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసింది.. ఆ పార్టీ తెలంగాణకు అవసరం లేదని ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. అవినీతికి పెట్టింది పేరు కాంగ్రెస్.. ఆ పార్టీ నేతలు అవినీతి పరులని దుయ్యబట్టారు. కాంగ్రెస్ కు ఉన్న 40 సీట్లు కూడా ఇప్పుడు కాంగ్రెస్ కు రావని విమర్శించారు.దేశం గాడీలో ఉండాలంటే, మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే మోడీ నాయకత్వాన్ని ఆశీర్వాదించాలని కిషన్ రెడ్డి కోరారు. రాజకీయాలకు అతీతంగా ఆలోచన చేయండి.. మెదక్ పార్లమెంట్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డి అన్నారు. దేశంలో అనేక సమస్యలను మోడీ పరిష్కారించారు.. అవినీతి లేని పాలన అందిస్తు్నరని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యూరియా ధరలు పెరిగాయి.. కానీ పెరిగిన ధరలను కేంద్రమే సబ్సిడిగా భరిస్తుందని చెప్పారు. తెలంగాణలో రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు గ్యారంటీ లేదు, 6 గ్యారంటీలకు దిక్కు లేదు.. వాళ్ళు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారని మండిపడ్డారు. మాట తప్పిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు వదిలిపెట్టారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్ లో 4 ఎంపీ సీట్లు బీజేపీ గెలువబోతుంది.. ఇక కర్ణాటకలో గ్యారంటీల పేరుతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని.. ఇప్పుడు కర్ణాటక బీజేపీ వైపు ఉంది 25 ఎంపీ సీట్లను బీజేపీ గెలువబోతుందని అన్నారు. తెలంగాణలో అదే పరిస్థితి అని చెప్పారు. దేశంలో అభివృద్ధి చెందాలంటే మోడీ మళ్లీ రావాలి.. ఖచ్చితంగా మెదక్ పార్లమెంట్ నుండి బీజేపీని గెలిపించాలని కిషన్ రెడ్డి కోరారు.

## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

మొదటిపేజీ తరువాయి..

నష్టపోయారని డిప్యూటీ సీఎం తెలిపారు.సీఎల్పీ నేతగా ప్రతి సభలోను ఆ అంశాన్ని ప్రశ్నించినా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కావడంతో సింగరేణిలో ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని తెలిపారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఉద్యోగం కల్పించడమే ఇందిరమ్మ సంక్షేమ రాజ్యము లక్ష్యమని భట్టి విక్రమార్క చెప్పారు. సింగరేణిలో ప్రారంభించిన సౌర విద్యుత్ ప్రాజెక్ట్ రాష్ట్రానికే కాదు దేశానికి దిశా నిర్దేశం అని తెలిపారు. సింగరేణి సంపదను రాష్ట్ర ప్రజలకు, కార్మికులకు పంచుతామని అన్నారు. కరెంటు కావాలా? కాంగ్రెస్ కావాలా అని కేసిఆర్ ప్రశ్నిస్తే రాష్ట్ర ప్రజలు కరెంటు కావాలి కాంగ్రెస్ కావాలని తీర్పునిచ్చారని తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన భద్రాద్రి, యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాలు రాష్ట్రానికి గుదిబండలా మారాయని దుయ్యబట్టారు. విద్యుత్ సరఫరా విషయంలో కాంగ్రెస్ సర్కారు విఫలం చెందితే బాగుండు అని కొందరు మిత్రులు కలలు కంటున్నారని చెప్పారు.




## కొందరికే ఫ్రీ కరెంటు అంటూ మెలిక



మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మరి కొద్ది రోజులు భరిస్తామని.. తర్వాత వాళ్లు ఇటుకలతోని కొడితే తాము రాళ్లతోనే కొడతామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కోసం సంవత్సరాల పాటు కష్టపడి పని చేశారన్నారు. వారందరికీ భవిష్యత్తు పైన భరోసా ఉంది నమ్మకం ఉన్నదన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలను ఒక్క సంవత్సరం కాపాడుకుంటే ఆ కార్యకర్తలే నాయకులను కాపాడుకుంటారన్నారు.వచ్చిపోయే ముఖ్యమంత్రులు ఎంతమంది ఉన్నా.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కేసీఆర్




అవుతడని ముందే చెప్పి ఉంటే కాంగ్రెస్‌కి 30 సీట్లు కూడా రాకపోవునన్నారు. రేవంత్ రెడ్డి సొంత ఊరు కొండారెడ్డిపల్లిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లెక్క మాట్లాడడం లేదని.. లంకె బిందెల దొంగ లెక్క మాట్లాడుతున్నాడన్నారు.లంకె బిందెల కోసం దొంగలు అర్ధరాత్రి తిరుగుతారని.. కానీ సచివాలయంలో రాజకీయ నాయకులు తిరుగరన్నారు. లంకె బిందెలు వెతికే రేవంత్ రెడ్డి పాత బుద్దులు మళ్లీ బయటకి వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు కోసం మొహాలు చూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కరెంటు కోతలు, తాగునీటి గోసలు ప్రారంభమయ్యాయన్నారు. ఇదే మార్పు అంటే అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను నిర్వహించే తెలివి కూడా ఈ ప్రభుత్వానికి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే అధికారంలోకి వస్తామని అనుకోలేదని.. అందుకే అడ్డగోలుగా హామీలు ఇచ్చారని.. అందరికీ అన్ని ఇస్తామన్నారు. అప్పుడేమో అందరికీ అన్ని ఇప్పుడేమో కొందరికి మాత్రమే కొన్ని ఇస్తామంటున్నారన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారన్నారు. ఆడబిడ్డలకి రూ.2,500 ప్రతినెలా ఇస్తామన్నారని.. ఇంట్లో అవ్వతాతలకు ఇద్దరికీ రూ. 4వేల చొప్పున ఇస్తామని చెప్పారని.. ఎలక్షన్ కమిషన్ లెక్క ప్రకారం.. ఒకటి కాదు రెండు కాదు 1.67 లక్షల మంది ఆడబిడ్డలున్నారన్నారు.వాళ్లందరి నెలకు రూ.2,500 ఎప్పుడిస్తారని ఎదురుచూస్తున్నారన్నారు. రూ.500 సిలిండర్ అన్నాడని.. 1.24కోట్ల గ్యాస్ సిలిండర్ కనెక్షన్లు ఉన్నాయని.. వాళ్లంతా సిలిండర్ల కోసం ఎదురుచూస్తున్నారన్నారు.

200 యూనిట్లు ఫ్రీ అని అప్పుడేమో అందరికీ అన్ని ఇస్తా అన్నాడని.. కానీ ఇప్పుడు కొందరికే అంటున్నారని మండిపడ్డారు. వందరోజుల పాటు ప్రభుత్వానికి అవకాశం ఇద్దాం అనుకున్నామని.. శ్రీకృష్ణుడు శిశు పాలుడి 100 తప్పులు లెక్కపెట్టినట్లు ఆగుదామనుకున్నాం కానీ.. కానీ తొలి అసెంబ్లీ సమావేశంలోనే బీఆర్ఎస్ పార్టీపై, తమపై, పార్టీ అధినేతపై అడ్డగోలుగా విమర్శలు చేశారన్నారు. పార్టీ కార్యకర్తలు ఎలాంటి పదవులు ఆశించకుండా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఒక్కరేనన్నారు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ చరిత్రను ఎవరు చెరిపేయలేరన్నారు. మోదీ హవా లేదని.. ఏం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వని ప్రధాని మోదీ గురించి మనమెందుకు ఆలోచించాలన్నారు. కృష్ణానదిపై ఉన్న



నీళ్లన్నింటిని కేఆర్ఎంబీకి అప్పజెప్పి, ఢిల్లీ వాళ్ల చేతిలో పెట్టిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. నల్లగొండలో పార్టీ మీటింగ్ పెడితే దెబ్బకు అసెంబ్లీలో తీర్మానం పెట్టి కేఆర్ఎంబీకి ఇయ్యలేనని తీర్మానం పెట్టిండన్నారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణ ప్రయోజనాలకు దెబ్బకొడుతున్నాయని ఆరోపించారు. అందుకే ఏ రోజు అయినా ఈ గులాబీ జెండా ఉంటేనే తెలంగాణ ప్రయోజనాలు గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాపాడబడతాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి పూర్వవైభవాన్ని సాధించుకుందామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారును వంద కిలోమీటర్ల స్పీడ్‌తో నడిపిద్దామన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని మళ్లీ గెలిపిస్తారన్న విశ్వాసం మాకు ఉన్నదన్నారు.

## కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో భాగమే..

మొదటిపేజీ తరువాయి..

సమావేశం-2024'లో ప్రసంగించిన ఫరూక్ అబ్దుల్లా, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం ప్రజలకు ఒక నిజమైన ఎన్నికలను అందజేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. "నా ప్రజల నుంచి నేను మీకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం, భారత్‌లో భాగమే, ఎప్పటికీ భారత్‌లో భాగమే అవుతుంది" అని అబ్దుల్లా అన్నారు. ఏదేమైనా, దేశవైవిధ్యం బలంగా మారాలంటే దానిని రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. "మతం మనల్ని విభజించదు, మతం మనల్ని ఏకం చేస్తుంది. చెడు అనే మతం లేదు, దానిని చెడుగా ఆచరించేది మనమే. మనం ముందుకు వెళ్లాలంటే, ఒకరికొకరు అండగా నిలవడం, ఈ దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను ఏకతాటిపై ఎదుర్కోవడం, మనల్ని విభజించాలనుకునే దురాచారాలపై పోరాడడమే ఏకైక మార్గం' అని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగానికి నేడు ముప్పు పొంచి ఉందని తెలిపారు. అది బలంగా ఉండేలా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. లేకపోతే చింతించాల్సి వస్తుందని అన్నారు.

## విచారణకు రాలేను..

మొదటిపేజీ తరువాయి..

ఇది పూర్తి విరుద్ధమైన చర్యగా పేర్కొన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సోమవారం విచారణకు హాజరుకావాలని తాజాగా సీబీఐ కవితకు నోటీసులు ఇచ్చింది. అయితే ఈ విచారణకు హాజరుకాలేనని కవిత సీబీఐకు లేఖ ద్వారా సమాచారం పంపారు. ఆ రోజు ముందే ప్లాన్ చేసుకున్న ప్రోగామ్స్ తనకు ఉన్నాయని తెలిపారు. సీబీఐ విచారణకు వర్చువల్ పద్ధతిలో హాజరుకావడానికి అభ్యంతరం లేదన్నారు. ఈ పద్ధతి ద్వారా సీబీఐకు కావాల్సిన సమాచారం ఇస్తానన్నారు. సీబీఐకు కొన్ని ప్రశ్నలు వేశారు ఎమ్మెల్సీ కవిత. సెక్షన్ 41ఏ కింద తనకు ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో క్లారిటీ లేదన్నారు. నోటీసు జారీ చేసిన సమయం కూడా అనుమానాలు కలిగిస్తోందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. సీఆర్పీసీ సెక్షన్ 41ఏ కింద నోటీసులు ఇవ్వడం సబబు కాదని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 2022 డిసెంబరులో అప్పటి ఐవో ఇదే తరహా నోటీసును సెక్షన్ 160 కింద ఇచ్చారు.. గతంలో జారీ చేసిన సెక్షన్ 160 నోటీసుకు ప్రస్తుత సెక్షన్ 41ఏ నోటీసు పూర్తి విరుద్ధంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. సెక్షన్ 41ఏ కింద ఎందుకు, ఏ పరిస్థితుల్లో నోటీసులు ఇచ్చారో స్పష్టత లేదని అన్నారు. నోటీసు జారీ చేసిన సందర్భం కూడా ఆలోచింపజేస్తున్నదని తెలిపారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటీసులు జారీ చేయడం అనేక ప్రశ్నలకు తావునిస్తోంది.. తనకు ఎన్నికల ప్రచార బాధ్యతలు ఉన్నందున ఢిల్లీకి పిలవడం అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా అవరోధం కలిగిస్తుందని అన్నారు. ఇది తన ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులకు భంగం కలిగిస్తుందని ప్రస్తావించారు. సీబీఐ చేస్తున్న ఆరోపణల్లో తన పాత్ర లేదని%గా % పైగా కేసు కోర్టులో పెండింగ్ లో ఉందని కవిత లేఖలో తెలిపారు. ఈడీ నోటీసులు జారీ చేయగా తాను సుప్రీం కోర్టును ఆశ్రయించానని పేర్కొన్నారు. ఆ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్ లో ఉంది.. తనను విచారణకు పిలవబోమని అదనపు సొలిసిటర్ జనరల్ సుప్రీం కోర్టుకు హామీ ఇచ్చారని తెలిపారు. సుప్రీం కోర్టులో హామీ సీబీఐకి కూడా వర్తిస్తుందని అన్నారు. గతంలోనూ సీబీఐ బృందం హైదరాబాద్ లోని తన నివాసానికి వచ్చినప్పుడు విచారణకు సహకరించానని లేఖలో ప్రస్తావించారు. నియమ నిబంధనలను కట్టుబడి ఉండే దేశ పౌరురాలిగా సీబీఐ దర్యాప్తునకు ఎప్పుడైనా తప్పకుండా సహకరిస్తాను.. కానీ 15 నెలల విరామం తరువాత ఇప్పుడు పిలవడం మరియు సెక్షన్ల మార్పు అనేక అనుమానాలకు తావిస్తుందని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తనకు తమ పార్టీ కొన్ని బాధ్యతలు అప్పగించింది.. రానున్న ఆరు వారాల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం, సమావేశాల షెడ్యూల్ ఖరారైందని లేఖలో ప్రస్తావించారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రానున్న 6 వారాల పాటు పార్టీ సమావేశాల్లో పాల్గొంటాను.. ఈ రీత్యా ఫిబ్రవరి 26వ తేదీన విచారణకు హాజరుకాలేనని లేఖలో పేర్కొన్నారు.

## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్తిగా కిషన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

రెండోసారి సికింద్రాబాద్ నుంచి పోటీకి దిగుతున్నారు. కరీంనగర్ సిటింగ్ ఎంపీ బండి సంజయ్ కు మళ్లీ బీజేపీ అధిష్టానం అవకాశం ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇచ్చింది. 2019 ఎన్నికల్లో బండి సంజయ్ తొలిసారిగా ఎంపీగా గెలిచారు. ఇప్పుడు రెండోసారి ఆయనే బరిలోకి దిగబోతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ కరీంనగర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆయనపై గంగుల కమలాకర్ విజయం సాధించారు. నిజామాబాద్ సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అరవింద్ కు ఎంపీ మళ్లీ దక్కింది. 2019లో అరవింద్ తొలిసారిగా ఎంపీగా గెలిచి పార్లమెంట్ లో అడుగుపెట్టారు. ఇప్పుడు రెండోసారి బరిలోకి దిగబోతున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నుంచి ధర్మపురి అరవింద్ పోటీ చేసి ఓడిపోయారు.చేవెళ్ల లోక్ సభ స్థానం నుంచి కొండా విశ్వేశ్వరరెడ్డిని బీజేపీ అధిష్టానం బరిలోకి దింపుతోంది. 2014 ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర రెడ్డి బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. అయితే ఆ తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. 2019లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ముచ్చట మూడోసారి మూడో పార్టీ తరపున కొండా విశ్వేశ్వరరెడ్డి చేవెళ్ల బరిలోకి దుగుతున్నారు.భువనగిరి టిక్కెట్ ను మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు బీజేపీ అధిష్టానం ఇచ్చింది. ఈ నియోజకవర్గం నుంచి మూడోసారి ఆయన బరిలోకి దిగబోతున్నారు. 2014లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసి తొలిసారి ఎంపీగా బూర నర్సయ్య గౌడ్ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో గులాబీ పార్టీ నుంచి రెండో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఇప్పుడు బీజేపీ తరఫున బూర నర్స య్య గౌడ్ బరిలోకి దిగబోతున్నారు. ఖమ్మం బీజేపీ ఎంపీ టిక్కెట్ వెంకటేశ్వరరావుకు దక్కింది.



# బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అన్నభావు సాటే

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)





బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని, సమాజంలో వెనుక బడిన వర్గాలలో నిరక్షరాస్యత, సమాజంలో గల నిస్పృహత, అంటరానితనాన్ని పారదోలిన మహనీయుడు సాహిత్య సామ్రాట్ అన్నభావు సాటే అని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం తానూర్ మండలం ఉమ్రి (కె) గ్రామంలో సాహిత్య సామ్రాట్ డా. అన్నభావు సాటె విగ్రహమును స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్, అన్న భావు సాటే మనువడు సచిన్ భావు సాటే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అని, సమాజంలో వెనుక బడిన వర్గాలలో నిరక్షరాస్యత, సమాజంలో గల నిస్పృహత, అంటరానితనన్ని పారదోలిన మహనీయుడు అన్నభావు సాటే అని పేర్కొన్నారు. అయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, వారి స్ఫూర్తిని అందరు అలవర్చుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహరాజ్, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబెద్కర్ సేవలను గుర్తు చేశారు. మహనీయులందరు నవ సమాజ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ మహనీయుల అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఆర్డీఓ గోనె గజ్జన్న, బీజేపీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎన్నారై భోస్లే బాజీరావు, మాజీ ఎఎంసి డైరెక్టర్ చీలింకర్ గంగాధర్, సీనియర్ నాయకుడు శివాజీ పటేల్, పెంటవార్ దశరథ్, గాడెకర్ రమేష్, గణపతి, గోడపూర్ గణపతి, మాజీ సర్పంచ్ రాందాస్ పటేల్, వాగ్మారే సంజయ్, అన్నభావు సాతే గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయస్థాయి సాఫ్ట్బాల్ క్రీడా పోటీలలో తెలంగాణకు బంగారు పతకం

**41వ జూనియర్ జాతీయస్థాయి సాఫ్టాల్ బాల బాలికల పోటీలలో పాల్గొన్న జిల్లా క్రీడాకారులు**

**జాతీయస్థాయిలో మెరిసిన నేరడిగొండ కేజీబీవీ క్రీడాకారులు**





నేరడిగొండ ఫిబ్రవరి 25( ప్రజాజ్యోతి): బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన 41 వ జూనియర్ జాతీయస్థాయి సాఫ్టాల్ పోటీలలో తెలంగాణ బాలికల జట్టు మొదటి స్థానం పొంది బంగారు పతకాన్ని సాధించిందని, సాఫ్ట్బాల్ జిల్లా అధ్యక్షుడు బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు,

ఈ క్రీడలలో జిల్లా నుండి నేరడిగొండ కేజీబీవీ పాఠశాల విద్యార్థి నులు,డి శిరీష, ఏం అలేఖ్య, బి వనిత, లు పాల్గొని చక్కటి ప్రదర్శనను కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని పేర్కొ న్నారు, అనంతరం ప్రిన్సిపల్ రజిత మాట్లాడు తూ నేరడిగొండ కేజీబీవీ విద్యార్థులు పాల్గొని బంగారు పతకాన్ని సాధించినందుకు, కేజీబీవీ, పి ఈ టి స్నేహ, కోచ్ రవి, క్రీడాకారి ణులను అభినందించారు.

# విభాగ్ స్థాయి ప్రశిక్షణవర్గలో ముధోల్ శిశు మందిర్ ఆచార్యులు



ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)

పూలే నగర్ సుభద్రనిలయం భైంసా కేంద్రం గా జరిగిన నిరంతర ప్రశిక్షణ వర్గలో ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల ఆచార్యులు పాల్గొన్నారు. ఈ వర్గలో సంస్థాగత అవగా హన కల్పించడం జరిగింది. విద్యా ప్రమాణాలు, విద్యా ర్థులలో పెంపొందించాల్సిన విద్యా సామర్థ్యాలు, ప్రశ్న ల స్వభావం, ప్రశ్న పత్రం తయారీ మొదలగు అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. అర్చ న అభ్యాసాలు, శారీరక్,యోగ, కళాత్మక రంగమంచ్ అంశాలను అభ్యసించారు. ఈ ప్రశిక్షణ వర్గలో జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి కిషన్, జిల్లా కార్యదర్శి షోలా పూర్ రాజేశ్వర్ , జిల్లా కోశాధికారి ధర్మపురి సుదర్శన్ , రిసోర్స్ పర్సన్స్ గంగుల చిన్నన్న , మాలేగాం వనిత ప్రధానాచార్యులు నామాల భోజన్న, సారథి రాజు ,సంజీవ్ మరియు ఆచార్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బీరప్ప కామరతి కళ్యాణోత్సవం



ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)

భైంసా మండలము కేంద్రంలోనీ దేగాం గ్రామంలో కూర్మ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. కార్యక్ర మంలో భాగంగా లింగాలను తీయడం, గ్రామంలోని విధులగుండా ఊరేగింపు ఆటపాటల తో భాజబజంత్రీలతో కొనసాగినది. శ్రీ బీరప్ప కామారతి కళ్యాణోత్సవంలో పోచమ్మ పండుగ, పందిరి పండుగ, గద్దె మైల బోనం, గంగమ్మ పండుగ, సరుగు లగ్నం బోనాలు, ఎల్లమ్మ కథ గాహు పట్టుట్ట లగ్గం, బోనాలు, ఇంటికి గ్యారాడీ వేసం లాంటి కార్యక్ర మాలు నిర్వహించారు. కుర్మా ఆలయ కమిటి ఛైర్మన్ టేకుల బాబు, క్యాషియర్ టెకుల పోతన్న, కూర్మ సంఘం అధ్యక్షుడు కనకపూర్ మల్లే ష్, కొడేకర్ సాయి నాథ్, కరండే లక్ష్మణ్, టి. లింగన్న, టి.పండరి, కమజీ, గ్రామస్థులు, తదితరులు, పాల్గొన్నారు

# జర్నలిస్టులపై దాడులు హేయమైన ఘటన

**అక్షరాలకు కులాల రంగులు పులిమింది గులాబీ కాదా?**


**దశాబ్దం పాటు జర్నలిస్టులపై జరిగిన దాడులను కన్నెత్తైనా చూడని కథా నాయకులకు నేడు కనువిప్పు కలిగిందా?**

**పార్టీ లబ్ధి కోసం పాత్రికేయులను వాడుకోవడం నిర్లజ్జతనానికి నిదర్శనం**

మందమర్రి , ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) :



కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులపై జరుగు తున్న దాడులు అనారోగ్యకరమైన సూచికగా హేయమైన చర్యలుగా పరిగణలోకి తీసుకో వాలని యువ జర్నలిస్ట్, సామాజిక సేవకుడు చాట్లపల్లి అనిల్ ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్రంలో దశాబ్దం పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అక్షరాలకు కులాల రంగులు పులిమి విభజిస్తూ పాలించే విభేదాలు సృష్టించి విష బీజాలు వేసింది గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు నిజాలను నిర్భయంగా రాసే పాత్రికేయులపై నిర్బంధం సృష్టించి అల్లరిమూకల దాడులు జరిపింది దాష్టీకానికి పాలుపడింది పోలీసులతో బెదిరింపులు జరిపించింది నిజం కాదా అని ప్రశ్నించారు. చెన్నూర్ నియోజకవర్గంలో విద్యుత్ ఉద్యోగులపై బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు దాడి చేసినప్పుడు అయితేనేం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రహదారి నిర్మాణం కోసం చిరు వ్యాపారుల బ్రతుకులను ఛిద్రం చేసినప్పుడు బాధ్యతగల బాల్క సుమన్ ఏమయ్యారని అన్నారు. దేశ అంతర్గత భద్రతకు మావో యిస్టులు పెను ప్రమాదంగా భావిం చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం గతంలో జరిగింది ఇప్పటికీ జరుగుతున్నాయి ఇది కాద నలేని మాటే. మరి దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రం లో అర్బన్ మావోయిస్టులతో, మాజీ మావోయిస్టులతో బాల్క సుమన్ అంతర్గత ఒప్పందాలు చేసుకున్నట్లు సంక్షేమ పథకాల్లో వారికే పెద్దపీట వేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. సామాన్య ప్రజానీకానికి నిమిషం సమయం కేటాయించకపోవడం నిత్యం రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం, కార్యకర్తలు నాయకులను దాడు లకు ప్రేరేపిస్తూ ఎన్నికలకు నెల ముందు అక్టోబర్ మాసంలో మందమర్రి కేంద్రంగా 'వంకర టింకర వార్తలు రాసే జర్నలిస్టులను సక్కగ చేయాలి నేను ఉన్నా ఏది అవసరమైతే అది చేయండి' అంటూ రెచ్చగొట్టేలా ప్రసంగాలు ఇవ్వడం ఏ రాజ్యాంగం నేర్పిందని అన్నారు. అన్ని హక్కులు అర్హతలు నైపుణ్యాలు ఉండి ఆకలి తో అలమటించే నిరుపేద కార్యకర్తలు యువకులను సామాజిక మాధ్యమం పేరిట శిక్షణ తరగతులను పట్ట ణ, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టించే విష సంస్కృతికి ఆద్యం పోసింది, గులాబీ కార్యకర్తలపై ఇప్పటి వరకు నమోదైన కేసులకు బాల్క సుమన్ మాత్రమే కారకుడు అని అన్నారు. ప్రజలతో ఎన్నుకో బడిన ప్రజాప్రతినిధిగా ప్రజలకు తెలియకుండా రహస్య సమావే శాలు నిర్వహి ంచడం, అధికారిక సమావేశాలకు అక్షరానికి అనుమతి లేకుండా నిషేధిస్తూ అధికారం కోల్పోయిన పిదప అక్షరయోధుల పట్ల మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆవేదన చెందటం పార్టీ లబ్ధి కోసం లేదా వ్యక్తిగత గుర్తింపు తప్ప మరొకటి కాదని ప్రజలు పాత్రికేయులు గుర్తించాలని అన్నారు.



# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీటీసీ



బాసర ఫిబ్రవరి 25 ప్రజాజ్యోతి

నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని శారదానగర్ కాలనీలో 18 లక్షలతో 200 మీటర్లు సిసి రోడ్డు పనులను స్థానిక ఎంపీటీసీ ఉమా రాణి రమేష్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎంపిటిసి మమ్మాయి ఉమారాణి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామన్నారు ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ దేశ్ ముక్ ఫారుక్ కలీం ఫిరోజ్ సయ్యద్ అమీర్ హైమద్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జగద్గురు నరేంద్ర చార్య మహారాజ్ సంస్థాన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ముధోల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)

ముధోల్ మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో అనంత శ్రీ విబుసీత్ జగద్గురు రామానందచార్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు



చేశారు. మహారాష్ట్ర , తెలంగాణ ఉప పీఠం అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో 10 –25 తేదీ వరకు భారతదేశంలో 850 శిబిరాలు ఏర్పాటు చేశారని, ముధోల్ రక్తదానం శిబిరంలో ముధోల్ తాలూకాలోని వివిధ గ్రామాల మహిళలు, పురుషులు చురుకుగా పాల్గొని, రక్తదాన శిబిరం లో రక్తదానం చేశారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం కోసం బ్లడ్ ఇన్ నీడ్ హెల్ప్ లైన్ నెంబర్ 9619171004 కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వస్యరూప్ సాంప్రదాయ భక్తులు, శిష్యులు, కాన్సెట్టి శ్రీనివాస్, నిర్మల్ జిల్లా నిరీక్ష అనంత్ పాంచాలి మహిళ అధ్యక్షులు వందన, పవన్, రాథోడ్ గణపతి, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు

# ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ పట్టణ అధ్యక్షుడిగా రాజ్ కుమార్



మందమర్రి , ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) :

ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ మందమర్రి పట్టణ అధ్యక్షుడిగా నదిపాట రాజ్ కుమార్ ను నియమించినట్లు ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నదిపాట రాజ్ కుమార్ కు నియామక ప్రతం అందజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవి రాజ్, చరణ్, ఎండీ జావిద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల స్థాయి సమీక్ష సమావేశం

నేరడిగొండ ఫిబ్రవరి 25( ప్రజాజ్యోతి)



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారని మండల కన్వీనర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా గుడిహత్నూర్ జెడ్పిటిసి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మాన ందం, హాజరై మాట్లాడుతూ, బిజెపిపార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్క కార్యకర్త శాయశక్తులా కృషి చేయాలని, పార్లమెంట్ ఎన్నికలలో కార్యకర్తలు సైనికుల్లా పనిచే యాలని, ప్రతీ పోలింగ్ భూత్ స్థాయి కమిటీలను బల పర్చాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని దిశా నిర్దేశం చేశారు , ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకల పాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని హెచ్చరించారు, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ ఎంపీ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో బీజేపీ పోలింగ్ భూత్ స్థాయి అధ్యక్షు లు, వివిధ మోర్చల అధ్యక్షులు, మం డల నాయకులు, సాబ్లె సంతోష్ సింగ్, రాఘవులు, ప్రకాష్, నారాయణ, ప్రవీణ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన భీమన్న జాతరలు



నేరడిగొండ ఫిబ్రవరి 25( ప్రజాజ్యోతి):



మండలంలోని కుమారి నేరడి గొండ గ్రామాలలో ఆదివాసి నాయకపోడు ల ఆధ్వర్యంలో భీమన్న దేవుని పండగ పిల్లన గ్రోవిలు, తప్పెట్ల చప్పులతో, భక్తిశ్రద్ధల తో గుట్టపైన ఉన్న గుడి వద్దకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తమ మొక్కులను తీర్చుకొని భక్తిని చాటుకు న్నారు, అనంతరం జాతర కార్యక్రమాలను నిర్వహి ంచడం జరిగిందని, ఈ జాతరకు వీడీసీ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించా రని, ఆదివాసి నాయక్ పోడు సంఘ సభ్యులు లింగన్న, గంగన్న, భూమన్న, చిన్నయ్య, గంగాధర్, ధర్మన్న,లు పేర్కొన్నారు.

# తెరవే 8 వ రాష్ట్ర మహాసభల్లో నిర్మల్ కవులు

నిర్మల్ ఫిబ్రవరి 25( ప్రజాజ్యోతి )



నిర్మల్ ప్రధాన కేంద్రానికి చెందిన తెలంగాణ రచయి తల వేదిక నిర్మల్ జిల్లా ప్రముఖ కవులు, జిల్లా అధ్యక్షు లు నేరెళ్ళ హన్మంతు,జిల్లా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ కవి, గౌరవ సలహాదారులు- డా. అప్పాలు చక్రధారి, తుమ్మల దేవరావు, బైరోజు వెంకట రమణా చారి, తిరునగరి భాస్కర్, పద్య కవయిత్రి సుమతి లు పాల్గొని, నిర్మల్ గొంతుకను వినిపించారు . హైదరా బాదులోని బషీర్ బాగులో గల ప్రెస్ క్లబ్ , ప్రజాకవి గద్దర్, ధిక్కార స్వరం నల్లెల రాజయ్య ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8 వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొని వివిధ ప్రక్రి యల సాహిత్యం పై సందేశమిచ్చారు. తెలంగాణ అస్తిత్వాన్ని, సామాజిక బాధ్యతల గూర్చి చర్చించారు. తెలంగాణ తొలి,మలి ఉద్యమాల తర్వాత తెలంగాణ నేపథ్యమును గూర్చి మాట్లాడారు. నూతనోత్సవ ముతో, నవచైతన్యముతో సమాజ మును చైతన్యపరిచే క్రొత్త కవిత్వము రావాలని ఈ సభల్లో పిలుపునిచ్చారు. తెలంగాణలోని అన్ని జిల్లాలో తెరవే సభలను త్వరలో ఘనంగా నిర్వహిం చాలని ఒక తీర్మానాన్ని చేశారు. తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లి వేంకటేశ్వర్లు, సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, లోకకవి అందెశ్రీ, డా. కె. శ్రీనివాస్, ప్రొ. జయదేవ్ తిరుమలరావు, జూకంటి జగన్నాథం, ప్రొ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, ఉందిరా నారాయణ, గోపగాని రవీందర్,డా.సంగిశెట్టి శ్రీనివాస్ ,ప్రొ. కోదండరాం, కూకట్ల తిరుపతి,డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, తదితర ముఖ్య అతిథులు పాల్గొని అమూల్యమైన సందేశాలను అందించారు.

# మద్దూర్‌లో ఉరి వేసుకొని యువకుడు మృతి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి25 :



క్షణికావేశంతో నరేందర్ (17) ఇంటర్ విద్యార్థి ఉరి వేసుకొని ఆత్మహ త్య చేసు కున్న సంఘటన నారాయణ పేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో చోటు చేసు కుంది. శనివారం రోజు రాత్రి ఆలస్యంగా ఇంటి రావడంతో తల్లి అనిత కుమారుడు ని మందలించింది. ఆదివారం రోజు ఉద యం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీర తో ఫ్యాన్‌కు ఉరి వేసుకు న్నాడు.వెంటనే 108 అంబులెన్స్‌లో నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ డాక్టర్లు మృతి చెందినట్లు తెలిపారు. కుమారుడు సాక.నరేందర్ క్షణికా వేశంతో ఆత్మహత్య చేసుకున్నాడు అన్ని ఏలాంటి అనుమానం లేదని తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మా భూమి జోలికి రావద్దంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఖాజీపూర్ దళితులు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి25 :

నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో 127 సర్వేనెంబర్ లో ఆదివారం రోజు దళిత కుటుంబాలు అందరూ కలిసి అట్టి భూమిలో ప్రభుత్వం,రాజకీయ నాయకులు ఎవరు భూమిని అక్రమించుకోవడానికి రావద్దు అంటు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.అట్టి భూ మిలోకి ప్రభుత్వం వారు గ్రామంలో వున్న కొందరు పెత్తదరుల మాటలు నమ్మి,పేద దళిత కుటుంబాల భూమి జోలికి రావద్దని అన్నారు. ఖాజీ పూర్ గ్రామంలో కొందరు పెత్తందారులు దళిత భూములను ప్రభు త్వా నికి అప్పగించాలని ప్రయత్నం చేస్తున్నారు.కావున ప్రభుత్వం స్పంది ంచి మా దళితుల భూముల వద్దకు రావద్దని దళిత కుటుంబల యువ కులు ఆవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం అభివృద్ధి పేరిట దళితుల భూ ములను లాక్కోవద్దంటూ ఫ్లెక్సీలు లు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సాయ ప్ప,బీములు, లాలప్ప,గోవిందు,వెంకటప్ప, బాలప్ప, కాశప్ప పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

-స్వాములు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే విజయుడు



మానవపాడు, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 25.

జోగులాంబ గద్వాల జిల్లా అమరవాయి గ్రామానికి చెందిన విలేకరి స్వా ములు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న అలం పూర్ ఎమ్మెల్యే విజయుడు ఆదివారం గ్రామానికి చేరుకొని బాధిత కుటుం బాన్ని పరామర్శించారు. మట్టి ఖర్చులకు రూ 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా స్వాములు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేల్పుల రవి,నేతాజీ గౌడ్, జిల్లా మత్స్యకార సంఘం చైర్మన్ గోపాల్, గద్వాల జిల్లా,మరియు అలంపూర్ తాలూకా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# సంగంబండ ప్రాజెక్టును సందర్శించిన చల్లా వంశీచంద్ రెడ్డి

- ముంపు బాధితులందరికీ పరిహారం చెల్లించి.. సంగంబండ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ పనులు త్వరలో ప్రారంభిస్తాం
- బోటింగ్ రెసోర్ట్ ఏర్పాటు చేసి పర్యాటక ప్రాంతంగా సంగంబండను తీర్చిదిద్దుతాం
- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు,కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 24 (ప్రజాజ్యోతి):



నారాయణపేట జిల్లా మఖ్తల్‌భీమా ప్రాజెక్టులో అంతర్భా గమైన సంగంబండ రిజర్వాయర్ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామని సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి,మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సంగంబండ లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ బండ తొలగించడం వల్ల మక్తల్ మాగనూరు మండలాలలోని 9 గ్రామాలలో 20వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. గత పాలకుల చేతకాని తనంవల్ల రైతులకు తీరని అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఆదివారం వారు సంగంబండ రిజర్వాయర్ వద్ద లెఫ్ట్ లో లెవెల్ కెనాల్ కోసం తొలగించవలసిన బండను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 11 కోట్ల రూపాయలు చెల్లించలేని కారణంగా గత 18 ఏళ్లుగా కెనాల్ పనులు పూర్తి కాలేదని అన్నారు. గత ఎమ్మెల్యే 18 ఏళ్లు అధికారం చెలాయించినప్పటికీ సం గంబండకు కేవలం 11 కోట్ల రూపాయలు తీసుకురా లేని అసమర్థుడని అన్నారు. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం అసమర్థత వల్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ సమర్థత వల్ల 9 గ్రామాల రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆ నష్టాన్ని ఎవరు పూడ్చగలరని వారు ఆవేదనతో ప్రశ్నించారు. ప్రభుత్వాలు ప్రజల కోసం ప్రాజెక్టుల కోసం తమ భూములను త్యాగం చేసిన రైతుల కోసం ఆలోచించి పని చేయాలని కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం అలా ఏ ఒక్కరోజు కూడా చేయలేదని అన్నారు. కాంగ్రె స్ ప్రభుత్వం ఏర్పడిన తక్షణమే ముఖ్యమంత్రి నీటిపా రుదల శాఖ మంత్రితో చర్చించి 11 కోట్ల రూపాయల మంజూరు చేయించి క్లియరెన్స్ తీసుకోవడం జరిగిందని త్వరలోనే రైతుల ఖాతాలో డబ్బులు వేయడంతో పాటు బండ తొలగించే కార్యక్ర మాన్ని ప్రారంభిస్తామని వారు తెలిపారు. అంతేకా కుండా సంగంబండ,నేరడగం ,ఉజ్జె ల్లి ,గార్లపల్లి, భూత్పర్ ,అనుగొండ ,అంకెన్ పల్లి ,దాదన్ పల్లి ముంపు గ్రామాల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా మని అన్నారు.



రాష్ట్ర ముఖ్యమంత్రి ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృత నిశ్చయంతో ఉన్నట్లు వారు తెలిపారు. ముంపు గ్రామాలకు సంబంధించి నేరడగం, భూత్పూర్ గ్రామాలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. అదేవిధంగా అనుగొండ ,అంకెన్ పల్లి,దాదన్ పల్లి ముంపు గ్రామాల సమస్యల పట్ల కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వారు తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభు త్వంలో జలయజ్ఞంలో భాగంగా భీమా, కల్వకుర్తి, నెట్టెంపాడు ,కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను చేపట్టి దాదాపు పూర్తి చేయడం జరిగిందన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 12 కోట్ల రూపాయలు చెల్లించి సంగంబండ బండను తొలగించలేకపోవడం కేవలం అసమర్థ ఎమ్మెల్యే అసమర్థ ప్రభుత్వమే కారణమని వారు ధ్వజమెత్తారు. ముంపు బాధితులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు .కెనాల్ పనులు పూర్తయితే 20వేల ఎకరాల ఆయకట్టు అదనంగా సాగునీరు అందుతుందని వారు తెలిపారు .అదేవిధంగా సంగంబండ రిజర్వాయర్ వద్ద పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బోటింగ్ ,సరిత హోటల్, పార్క్ వంటి సదుపాయాలు కల్పించి జిల్లాలోనే పర్యాటక ప్రాంతంగా సంగంబండ రిజర్వాయర్ ను తీర్చిదిద్దనున్నట్లు వారు వెల్లడించారు. ఇప్పటికే పర్యాటక శాఖ అధికారులు సంగంబండ రిజర్వాయర్ ను పరిశీలించారని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేస్తుందని చెప్పారు. పదేళ్ల కుటుంబ పాలన దొరల పాలన తొలగిపోయిందని ఇది ప్రజాపాలన, ఇందిరమ్మ పాలన అని అన్నారు .ప్రజాపాలనలో ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఉంటుందని ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని చల్లా వంశీచ ందర్ రెడ్డి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నారాయణపేట ఎత్తిపోతల పథకానికి మక్తల్ పేరు కూడా చేర్చాలని కోరడంతో మక్తల్ కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకంగా మార్పు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని ఈ సంద ర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కె. వనజ ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నా యకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి ,జి .గోపాల్ రెడ్డి, నాగరాజు గౌడ్ , గడ్డంపల్లి హనుమంతు ,జి. లక్ష్మారెడ్డి, జి. రవి కుమార్ యాదవ్,ఆనంద్ గౌడ్ ,బోయ రవి కుమార్, బి.గణేష్ కుమార్, కె.నాగిరెడ్డి,జి.నర్సింహారెడ్డి, కావలి శ్రీహరి, కావలి తాయప్ప, సిద్దార్థ రెడ్డి, వడ్వాట్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీ మార్గమే...రాజమార్గం

## జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

- మార్చ్ 09వ తేదీ వరకు జరుగుతున్న "జాతీయ లోక్ అదాలత్"ను సద్వినియోగం చేసుకోండి
- చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దు
- ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలి

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:


వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ %శ్రూ% మార్చ్ 09 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షీదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 09.03.2024 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేష నల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షీదారులకు అందు బాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.రాజీ పడదగిన కేసుల్లో ఉన్న



వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకో వద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలి అని కాబట్టి రాజీమార్గం రాజా మార్గమని ఎస్పీ తెలిపారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమ యంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేష నల్ లోక్ అదాల త్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్న టువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికో సం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తు లు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్ర దేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకా శం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.

# వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా అంబటి స్వామి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి):



వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అంబటి స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ దిన పత్రికల పాత్రికే యులు ఆదివారం వనపర్తి పట్టణంలో ని యాద వ సంఘం భవనంలో సమావేశమై ప్రెస్ క్లబ్ ఎన్నికకు సంబంధించిన పలు అంశాలు చర్చిం చారు. జర్నలిస్టుల హక్కులను సాధించు కోవడం కోసం పాత్రికేయులంతా సంఘాలకు అతీతంగా ఏకం కావాలని నిర్ణయించారు.జర్నలిస్టుల సంఘాల ముసుగులో నిజమైన పాత్రికేయులకు ఇండ్ల స్థలాల విషయంలో అన్యాయం చేయడం జరిగిందని చర్చించారు .ఒక ఇళ్ల స్థలా లే కాకుండా పలు సమ స్యల పరి ష్కారం కోసం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పోరాటం చేయుటకు నిర్ణయం తీసుకున్నారు.అందు కో సం వనపర్తి ప్రెస్ క్లబ్ కు కార్యవర్గం అవసరమని నిర్ణయిం చారు.అందరి జర్నలి స్టుల సమక్షంలో అంబటి స్వామిని ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు.ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం కలసి కట్టుగా పని చేద్దామని చెప్పారు.అన్ని దిన పత్రిక లో పని చేసే విలేకర్లు ప్రెస్ క్లబ్ లో సభ్యులేనని చెప్పారు. ప్రెస్ క్లబ్ కు యూనియన్ లు,అక్రి డిటేషన్ లకు ఏలాంటి సంబంధం లేద న్నారు. పత్రికలో పని చేసే ప్రతి ఒక్క జర్నలిస్టు సభ్యుడే నని ఆయన చెప్పారు. ఆయన ను జర్నలి స్టులు అధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నకున్నందుకు ధన్యవా దాలు తెలిపా రు.ఈ సమావేశంలో వివిధ దినపత్రికల బ్యూరో లు ,స్టాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



మానవపాడు, (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 25.

అలంపూర్ నియోజకవర్గం లోని ఉండవెల్లి మండల కేంద్రంలోని, ఆది వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 1994 -95వ సంవత్సర 10వ తరగతి బ్యాచ్ వారు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకో వడం జరిగింది. ఆదివారం నా మిత్రులందరినీ కలుసుకోవడం చాలా సంతోషమని ఎమ్మెల్యే అన్నారు.మిత్రుల బాగు యోగక్షేమాలు తెలుసుకొ న్నారు.పాఠశాలలో జరిగిన ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాం అని తెలియజేశారు. ముందుగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏమి స్థానాల్లో ఉన్నారో ఒకరికొకరు తెలుసుకొని ఆనందంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి యువత కష్టపడి చదివి తల్లి దండ్రుల ఆశయాలకు కట్టుబడి ఉద్యోగాలు సాధించాలని, చదువుకుంటేనే దేశంలో ఎక్కడైనా ధైర్యంగా ఉన్నత స్థానాలలో రాణించగలమని ఎమ్మెల్యే



విజయుడు అన్నారు.

# చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

అలంపూర్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 25:



చదువుల్లో రాణిస్తేనే విద్యార్థులకు మంచి భవి ష్యత్తు ఉంటుందని, అందుకోసం ప్రతి విద్యార్థి చదువుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని మంటిస్సోరి ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి స్కూల్ డే సంబరాలను నిర్వ హించారు. స్కూల్ డే సంబరాలకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాష్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. మాంటిస్సోరి విద్యాసంస్థల వ్యవస్థాప కురాలు కళ్యాణమ్మ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వ లన చేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలలో రంగురంగుల తోరణాలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ సమయం విలువైనదని సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ ఇష్టమైన ఆటపాటల్లో పాల్గొం టూ మానసిక ఉల్లాసంతో ఉండాలని విద్యా ర్థులకు సూచించారు. ఉన్నత చదువుల్లో రాణిస్తూ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. లక్ష్యాన్ని చేరుకునే విధంగా చదువుల్లో రాణించాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మంచి విద్య, క్రమ శిక్షణను విద్యార్థులకు అందజేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినం దించారు. ఈ విద్య సంవత్సరం పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్, అకాడమిక్ ఎక్సలెంట్ బహుమతులు అందజే శారు. పాఠశాల డైరెక్టర్ రవి ప్రకాశ్ మాట్లాడు తూ చక్కటి చదువు తోపాటు, సృజనాత్మకను వెలికితీసే విధంగా పాఠశాల కార్యక్రమాలు నిర్వ హించబడుతున్నాయని తెలిపారు. ఈ విషయం లో మాపై నమ్మకాన్ని ఉంచిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ప్రతిభను చూపించడానికి ప్రయత్నిస్తే వారికి తగిన ప్రోత్సా హం తమ నుండి లభిస్తుందని అన్నారు. పాఠ శాల ప్రిన్సిపాల్ పి. నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చే సిన విద్యార్థుల తల్లిదండ్రు లు ఎంతో వ్యయప్ర యాసలకు ఓర్చుకొని , ఆది నుండి ఎంతో శ్రద్ధ గా కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేసిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమం ఎంతో సజావుగా సాగడానికి కృషి చేసిన విద్యా ర్థులను మరియు ఉపాధ్యాయులను అభినం దిం చారు. విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హించారు. సృజనాత్మక తను పెంచే ఆటపాటలు, సామాజిక రుగ్మతలను ప్రశ్నించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటే బాగుండేది. భక్తితో కూడుకున్న పాటలకు, ఇంగ్లీష్ పాటలకు చిన్నారులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. బుడి బుడి అడుగులతో చిట్టి చిన్నారులు లయబద్ధంగా ప్రదర్శనలు చేశారు. స్థానిక ప్రజా ప్రతినిధులను నాయకులను వేదికపైకి ఎవరిని ఆహ్వానిం చలేదు.పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ఆతి థ్యాన్ని స్వీకరించ కుండానే నాయకులు వెళ్లిపో యారు. కార్యక్రమంలో పిఏసిఎసి చైర్మన్ మోహ న్ రెడ్డి, మానపాడు ఎంపీపీ అశోక్ రెడ్డి, మత్స్య శాఖ జిల్లా అధ్యక్షులు గోపాల్, ఆలయ కమిటీ చైర్మన్ చిన్ని కృష్ణయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్య క్షులు వెంకటరామయ్య శెట్టి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రఘు, నరేందర్ రెడ్డి, జయ రాముడు, డైరెక్టర్ చిలుకూరి శ్రీనివాసులు, కౌన్సిలర్ ఇంతి యాజ్, నాయకులు రుక్మద్దీన్, దేవరాజు, వెంకటేశు పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి,

### పొలసాని తిరుపతిరావు

శాయంపేట ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:
ఈనెల 29న భూపాల పల్లి నియోజక వర్గం లో జరిగే విజయ సంకల్పయాత్ర విజయవంతం చేయాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పొలసాని తిరుపతిరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గడ్డం రమేష్ ఏర్పాటు చేసిన విజయ




సంకల్ప యాత్ర సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. 29 తేదీన రేగొండ మండల కేంద్రంలో జరిగే విజయ సంకల్ప యాత్రకు ఈ మండలం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలో కార్యకర్తలందరూ కష్టపడి సైనికుల గా పనిచేసి నరేంద్ర మోడీ ని మూడోసారి ప్రధాని చేయాలని భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండలం అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి మండల ఉపాధ్యక్షులు మోత్కూరి సత్యనారాయణ కిసాన్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చిట్టి రెడ్డి మల్లారెడ్డి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి బూత్ అధ్యక్షులు కోమటి రాజశేఖర్ కదరి చంద్రమౌళి తిరుపతి సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడు పులి సంతోష్ కు ఆర్థిక సాయం.

భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 25.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాసింపల్లిలో గీత కార్మికుడు పులి సంతోష్ గౌడ్ తాడిచెట్టు పైనుండి కిందపడి తీవ్ర గాయాలు అయి వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన తరువాత వారిని వారి కుటుంబాన్ని జిల్లా గౌడ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వారిని పరామర్శించి



వారికి 5016 /- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలోజయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి గౌడ సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారుడు మరియు %ు=ఎఖూ% రాష్ట్ర కార్యదర్శి బుర్ర కుమారస్వామి గౌడ్, జయశంకర్ జిల్లా గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ పులి వేణుగోపాల్ గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ కో కన్వీనర్ నాగపురి సమ్మయ్య గౌడ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల యూత్ నాయకులు మరియు బీఆర్ఎస్ యూత్ అర్బన్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్ పాల్గొన్నారుఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు సేఫ్టీ మొకులు అందించాలని గాయపడ్డ గీత కార్మికులకు 5 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.

## తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకం

### - శుభాకాంక్షలు తెలిపిన ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు షఫీ, ఉపాధ్యక్షుడు సతీష్

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ప్రజాపక్షం న్యూస్ పేపర్ సంపాదకులు,ఐజేయు జాతీయ అధ్యక్షుడు కె. శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ఐజేయు ములుగు జిల్లా అధ్యక్షుడు ఎండీ షఫీ అహ్మద్, ఉ





పాధ్యక్షుడు బేతి సతీష్ యాదవ్ లు అదివారం శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నూతనంగా తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమించబడిన శ్రీనివాస్ రెడ్డి సైతం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. జర్నలిస్టులకు రాబోయే రోజుల్లో అంతా మంచి జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐజేయు జిల్లా నాయకులు కొండం రవీందర్,గంపల శివ,వాసు, జాలిగం శ్రీనివాస్,బైకని నటరాజు,చుంచు రమేష్, కేతిరి భిక్షపతి,ఒద్దుల మురళి,ఎనగందుల శంకర్, చుంచు రమేష్,కొమురయ్య తదితరులు ఉన్నారు.

## ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై ప్రసాద్

భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)
మహాదేవపూర్ మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద ఎస్సై కే.ప్రసాద్ ఆధ్వర్యంలో ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు.ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా చర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు సివిల్ కానిస్టేబుల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



## మేడారం మహాజాతరలో ఉద్యోగుల పనితీరు అభినందనీయం

### - పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

### - జాతర విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఉద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో విధులు నిర్వర్తించిన అధికారులకు మేడారం అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో ఆదివారం





మంత్రి సీతక్క చిరు సత్కార సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఐటిడిఏ పిఓ అంకిత్,జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. శ్రీజ,అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వేణుగోపాల్, డిఎస్పీ రవీందర్ లను శాలువా,మెమెంటోలతో మంత్రి సీతక్క సన్మానించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిచెందిన శ్రీ సమ్మక్క సాలమ్మ మహా జాతరను విజయవంతం చేయడానికి కృషిచేసిన ప్రతి ఉద్యోగి పనితీరు ప్రశంసనీయమని అన్నారు. జాతరలో విధులు నిర్వర్తించడానికి వచ్చిన ఇతర జిల్లాల ఉద్యోగులకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అహర్నిశలు కష్టపడ్డ 20 శాఖలకు చెందిన అధికారుల పనితీరు అభినందనీయమని అన్నారు.జాతరలో ఉద్యోగులు తమ అనుభవాన్ని ఒక లేఖ రూపంలో అందించాలని, వచ్చే జాతరలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అదించడానికి మీ సూచనలు సలహాలు పాటిస్తామని తెలిపారు.వచ్చే జాతరలో శాశ్వత అభివృద్ధి పనులతో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. జాతర ముగిసిన అనంతరం కుడా భక్తుల రద్దీ కొనసాగుతుందని, ముఖ్యంగా జాతర ముగిసిన అనంతరం పారిశుద్ధ్యం పనులు మేడారం పరిసర ప్రాంతాల్లో నిరంతరం జరిగేలా చూడాలన్నారు. అనంతరం జిల్లాఅధికారులు మంత్రి సీతక్కను శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, దేవాదాయ శాఖ మేడారం ఈఓ రాజేంద్రం,తాడ్వాయి తహశీల్దార్ రవీందర్,ఇతర అధికారులు పాల్గొన్నారు

## నిస్సాయిత నేలలో సేంద్రీయ కర్బనం ఎంతో మేలు

### మహిళల ద్వారా తయారు చేస్తున్న వర్మి కంపోస్ట్ యూనిట్ సందర్శించిన :-విదేశీ వనిత,

శాయంపేట ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :
నిస్సయిత నేలల్లో సేంద్ర కర్బనం ఎంతో మంచిదని అమెరికా చెందిన బిసిఐ ప్రతినిధి కార్ని అన్నారు. ఆదివారం రోజున కొత్తగట్టు సింగారం, మరియు గంగిరేణి గూడెం గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెచ%డ%డం ప్రాజెక్ట్ కార్యక్రమాలను పరిశీలన చేయడం కొరకై అమెరికాకు చెందిన బీసీఐ ప్రతినిధి కార్న మరియు వాతావరణ మార్పు ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్య గ్రామాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్శన కార్యక్రమంలో కార్న మాట్లాడుతు రైతులందరూ పంటల దిగుబడి సాధించడం కొరకై నేలలో రసాయనిక ఎరువులను వాడడం వల్ల నేలలో నిస్సాయిత స్థితిలో మారి సరైనటువంటి దిగుబడులు రాక ఆర్థికంగా ఇబ్బందులకు గురైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని దీని గాను ప్రజ్వల్ సహకారంతో గ్రామాలలో మహిళల చేత తయారు చేస్తున్నటువంటి వర్మి కంపోస్టును విధానాన్ని మహిళల చేత వివరణగా తెలుసుకోవడం జరిగింది. రైతులందరూ నేలల్లో రసాయనకి ఎరువులకు బదులుగా ప్రత్యామ్నాయంగా వర్మి కంపోస్టును సేంద్రకర్బనం వేయడం వల్ల నేల సారవంతంగా మారి నాణ్యమైన దిగుబడును సాధించుకోవచ్చు అని తెలిపారు.
అనంతరం వాతావరణ మార్పు ప్రోగ్రాం కోఆర్డినేటర్ దివ్య మాట్లాడుతూ వాతావరణంలో మార్పులకు అనుకూలంగా ప్రత్యమ్నయ మార్గాలకు రైతులందరూ సహకరించాలని దానికి అనుకూలంగా నేలల్లో రసాయనిక ఎరువులు, పురుగుమందులను వినియోగాన్ని తగ్గించి సేంద్ర ద్రవ , ఘన పదార్థాలను వినియోగించుకోవాలని సూచించారు. దీని ద్వారా వాతావరణకు మార్పులకు అనుగుణంగా మారడం వల్ల నేల సారవంతమై నాణ్యమైన దిగులు సాధించుకోవచ్చని సూచించారు. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరు వంశీకృష్ణ మాట్లాడుతూ నేల డబ్ల్యూ డబ్ల్యూ వారి సహకారంతో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం గత 18 సంవత్సరాల నుండి కార్యక్రమాల అమల్లో



భాగంగా రైతులకు వెన్నంటి అర్థికంగా మెరుగుపడే జీవనోపాదులను పెంపొందించడం కొరకై అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. దీనికి అనుకూలంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో పెద్దపల్లి రామ్మూర్తి ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఏ శ్రీనివాస్ ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి పి యు మేనేజర్లు ప్రియాంక రెడ్డి బత్తిని శ్రీనివాస్ అక్కల రమేష్ శాయంపేట మరియు రేగొండ క్షేత్ర సిబ్బంది వివిధ గ్రామ మహిళలు ప్రియదర్శిని అరుణ వర్మి కంపోస్ట్ తయారీ దారులు పాల్గొనడం జరిగినది

## జనగామలో ఘనంగా కమన తీగ పుస్తకావిష్కరణ సభ

### రచయిత జీవిత అనుభవాలే కవన తీగ కవిత సంకలనం : శాఖమూరి రవి

జనగామ , కొడకండ్ల, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి) :
స్థానిక జనగామ హైదరాబాద్ రోడ్డు విజయ ఫంక్షన్ హాల్ లో కవులు కళాకారుల ఐక్యవేదిక, స్వేచ్ఛ పబ్లికేషన్స్, జె ఎస్ కె ట్యూన్స్ సంయుక్త ఆధ్వర్యంలో యువ కవి,సంగీత దర్శకులు చిలుమోజు కొంతమందికే సాధ్యమని ఆ ఘనత సాయికిరణ్ కే దక్కిందన్నారు. సాయికిరణ్ 26వ జన్మదినం పురస్కరించుకొని కవన తీగ పుస్తక ఆవిష్కరణతో పాటు గుమ్మడిల్ల ఎక్సలెన్సీ అవార్డుల ప్రధానం, విద్యా, సాహిత్య సంగీత కళా రంగాలలోని గురువులకు ఆత్మీయ సత్కారం





సాయికిరణ్ రచించిన కవన తీగ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేదిక కన్వీనర్ జి.కృష్ణ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా విరసం శాఖమూరి రవి పాల్గొనగా, కవి గాయకులు యోచన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కవన తీగ పుస్తక సమీక్షను కవి గాయకులు పెట్లోజు సోమేశ్వరాచారి చేశారు. ముఖ్యఅతిథి శాఖమూరి రవి మాట్లాడుతూ చిన్నవయసులోనే సాయి తన జీవిత అనుభవాల నుంచి కవన తీగ పుస్తకాన్ని రచించారని అన్నారు. పుస్తకావిష్కరణ యోచన మాట్లాడుతూ సాహిత్యంతో పాటు సంగీతంలో కూడా రాణించడం చేశారు. ఈ కార్యక్రమంలో దిగ్గోజు నరసింహచారి, లగిశెట్టి ప్రభాకర్, సాంబరాజు యాదగిరి, కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, లక్ష్మీనారాయణ భాగవతార్, కోడం కుమారస్వామి, రెడ్డి రత్నాకర్ రెడ్డి, మాన్యపు బుజేందర్, కొక్కొండ జగదీశ్వరి, కొట్టే శ్రీలత, జగదీశ్వర చారి, అయిలా సోమనర్సింహచారి, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, అంబాల శివనాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్ , టి.రామచంద్రం, అంకాల సోమయ్య, జోగు సుదర్శన్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్ గుగ్గిళ్ళ నర్సయ్య, మసరం రాజేంద్రప్రసాద్, మ్యాజిక్ ఆనంద్ పాల్గొన్నారు.

## బీట్ ఆఫీసర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### జిల్లా అటవీశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన అటవీశాఖ అధికారుల సంఘం

ములుగు జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
మేడారం జాతరలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బి.శ్రీనివాస్ కుటుంబంపై ఈనెల 23న ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం చేసిన భౌతిక దాడిని ములుగు జిల్లా అటవీ అధికారుల సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ సందర్భంగా జూనియర్ అటవీశాఖ అధికారుల సంఘం,ములుగు,ఏటూరు నాగారం యూనిట్ సభ్యులు మాట్లాడుతూ..ఎఫ్ బిఓ శ్రీనివాస్, మేడారం జాతరలో భార్యతో కలిసి సమ్మక్క-సారలమ్మల దైవదర్శనానికి మొక్కులు చెల్లించుకొని డ్యూటీకి హాజరు కావాలని యూనిఫామ్ లో వెళ్లి,పోలీస్ శాఖ అనుమతి తీసుకోని దర్శనానికి వెళ్ళు



సమయంలో ఆదిలాబాద్ ఎస్పీ గౌస్ ఆలం దాడి చేసి కొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ప్రోటోకాల్ వెహికల్ ను అడ్డగించి కొంతమేర ధ్వంసం చేయడం జరిగిందన్నారు. జరిగిన ఘటనపై జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తదుపరి ఇతర ఉన్నతాధికారులకు,మంత్రికి పిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు.సదరు అధికారిపై శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో న్యాయం జరిగేవరకు విధులను బహిష్కరిస్తామని వారు జిల్లా అటవీశాఖ అధికారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అటవీశాఖ అధికారుల సంఘం సర్కిల్ రిప్రెజెంటేటర్ సాంబు,ములుగు,ఏటూరునాగారం యూనిట్ ప్రతినిధులు నరేందర్, శ్రీనివాస్,కోటేశ్వర్, రాజేష్,శ్యాంసుందర్, లలితా కుమారి,దీప్ లాల్,రూప్ సింగ్, రంజిత్,శేషుకుమార్,రాంప్రసాద్,రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర విజయవంతానికి కృషి చేసిన ఉద్యోగులకు కృతజ్ఞతలు

### - టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలురాజు,మేడి చైతన్య

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):
ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర,తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతానికి కృషి చేసిన ఉద్యోగులకు జిల్లా టిఎన్జీఓస్ యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆదివారం టిఎన్జీఓస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోలురాజు, మేడి చైతన్య తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ శ్రీజ,జిల్లా ఎస్పీ శబరీష్ లకు,అన్ని శాఖల ఉన్నతాధికారులకు, ఉద్యోగులకు,పోలీస్ సిబ్బందికి, ఆర్టీసీ ఉద్యోగులకు,సహాయ సిబ్బందికి,పారిశు





ద్ధ్య కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన అతికొద్ది సమయంలోనే జాతర నిర్వహణకు 100 కోట్లకు పైగా నిధులు కేటాయించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,జాతర పనులను అనుక్షణం పర్యవేక్షించి ఎలాంటి లోపాలు జరగకుండా సకాలంలో అన్ని ఏర్పాట్లు జరిగేలా చూసిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గత నెల రోజులుగా ఉద్యోగులు రాత్రిపగలు తేడా లేకుండా అహర్నిశలు శ్రమించి జాతర విజయ వంతానికి ఎంతో కృషి చేశారని,నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి అండగా ఉంటామని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులుగా తమ వంతు పాత్ర నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గండ్ర

టేకుమట్ల ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్
మండలంలోని సుబ్బక్క పల్లె గ్రామంలో పారిపెల్లి శ్రీకాంత్ ఇటీవల మరణించగా భూపాలపల్లి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గండ్ర



వెంకటరమణారెడ్డి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందుల విజయ దేవేందర్, పొలాల సరోత్తం రెడ్డి, ఉద్దమారి మహేష్ , మాజీ ఎంపీటీసీ మంద రవి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి ప్రభాకర్ రావు,భాస్కర్, వెంకటేష్ తదితరులు పాలుగోన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి నియామకంపై ఐజేయూ హర్షం

### ఐజేయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు క్యాతం సతీష్,సామంతుల శ్యామ్.

భూపాల్ పల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 25.
తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఐజేయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డి నియామకంపై భూపాలపల్లి జిల్లా ఐజేయు జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, కోశాధికారి చింతల కుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐజేయు జాతీయ సంఘం జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తోందమన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఇవ్వడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజేయు స్టేట్ కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు సాంబయ్య జిల్లా ఐజేయు జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## మానవత్వం చూపిన ములుగు జిల్లా పోలీసులు

- ప్రాణాలకు తెగించి మునిగిపోయిన వ్యక్తి మృతదేహాన్ని వెలికి తీసిన పోలీసులు
- మృతదేహాన్ని 4 కి.మీ. మేర మోసి కుటుంబ సభ్యులకు అప్పగింత

మేడారం/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):
ప్రాణాలకు తెగించి దయ్యాల మడుగులో మునిగి పోయిన వ్యక్తి మృత దేహాన్ని వెలికి తీసి మానవత్వం చూపిన ములుగు జిల్లా పోలీసులు శభాష్





అనిపించుకుంటున్నారు. విధినిర్వహణలో కఠినంగా ఉండే పోలీసులు కష్టాల్లో ఉన్నవారికి ప్రాణాలు లెక్క చేయకుండా మానవత్వంతో సహాయం చేస్తారని ములుగు జిల్లా పోలీసులు రుజువు చేశారు.వివరాల్లోకి వెళ్తే..... హైదరాబాద్ కు చెందిన రోహిత్ లాల్ (21)మేడారం జాతరకు వచ్చి చిలకలగుట్ట వెనుకాల గల దయ్యాల మడుగు ప్రదేశంలో ఈత కొడుతూ ప్రమాదవశాత్తు మునిగిపోయాడు.సమాచా రం అందుకున్న సిసిఎస్ సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్బీ సిఐ కిరణ్,కానిస్టేబుల్ శంకర్ ప్రాణాలకు తెగించి రెండు గంటలపాటు మృతదేహం కోసం ముమ్మరంగా గాలించి ఎట్టకేలకు మృతుడి శవాన్ని గుర్తించారు.సంఘటన స్థలానికి వాహనం వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నాలుగు కిలోమీటర్లు మేర మృతదేహాన్ని మోస్తూ మృతదేహాన్ని కుటుంబాలకు అప్పగించారు.పోలీసులు చేసిన సాహసం,చేసి సహాయం చేసిన పోలీసులకు పలువురు అధికారులు ప్రజలు మేడారం భక్తులు అభినందనలు తెలిపారు.

## ఏసీపి కిరణ్ కుమార్ కు ఘన సన్మానం

రుద్రూర్, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) : బోధన్ ఏసీపీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన కిరణ్ కుమార్ ను ఆదివారం బోధన్



పట్టణంలోని ఇరిగేషన్ అతిథి గృహంలో జరిగిన వీడ్కోలు అభినందన సభలో రుద్రూర్ మండల సోసైటీ మాజీ చైర్మన్ పత్తి రాము, పార్వతి సుధీర్ లు కలిసి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఏసీపి కిరణ్ కుమార్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు

రెంజల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25 : రెంజల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మండల ఉపాధ్యక్షుడు హాజీ ఖాన్ మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం నిజామాబాదులోని ఎమ్మెల్యే స్వగృహంలో



మర్యాదపూర్వకంగా కలిసి ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మండల ఉపాధ్యక్షుడితో పాటు గ్రామానికి చెందిన పలువురి బిఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్లో కొనసాగిన హాజీ ఖాన్ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ లో చేరి తిరిగి సొంతగూటి అయినటువంటి కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమాలని చూసి వాటిలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, జిల్లా నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు జావిదొద్దీన్, గయాసుద్దీన్, చేరిన వారు మిర్జా సర్దార్ కాజా, మైనుద్దీన్, రహమద్ బేగ్, గఫర్ పాషా తదితరులు ఉన్నారు.

## రాజంపేట మండల బి.ఆర్.ఎస్ పార్టీకి బిగ్‌షాక్..

రాజంపేట్ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):
ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిధిలోని రాజంపేట మండలం బి.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.గుండారం రాష్ట్ర ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు



హాజీ నాయక్,నడిమి తండా గ్రామ అధ్యక్షులు రూప్ సింగ్, వార్డ్ మెంబర్ తుకారం,రాజంపేట మండల్ టీ ఆర్ పి ఎస్ అధ్యక్షులు సురేష్ నాయక్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. మదన్మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ఎమ్మెల్యే చేయని విధంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశం లో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి పరిష్కారానికి చేస్తున్న కృషిని చూసి బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలలో చేరడం జరిగింది అని అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25
కామారెడ్డి నియోజకవర్గం భిక్నూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు





ఆత్మ కమిటీ చైర్మన్ పెద్దబాచ్చగారి నర్సింహారెడ్డి , భిక్నూర్ మండల సొసైటీ చైర్మన్ గంగళ్ల భూమయ్య, జంగంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, భిక్నూర్ మండల ఎంపీపీ గల్ రెడ్డి,భిక్నూర్ గ్రామ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ఎన్నారై సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు దేవరాజ్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా సీనియర్ నాయకులు లింబాద్రి, మోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, అంకం రాజు తతిదరులు పాల్గొన్నారు.

## అధికారమే అండగా దర్జాగా ఇసుక దందా!

### ఎవడు ఆపుతాడో చూద్దాం అంటూ ఓ బడా నేత ధీమా!

బిచ్కుంద:ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది. ముఖ్యంగా మంజీరా పరివాహక ప్రాంతం పుల్కల్ వాగులో నుండి ఇసుక తవ్వకాలు జరిపి పోరుగు మండలం పెద్ద కోడప్పగల్ కు ఆదివారం సెలవు దినాన రాత్రింబవళ్లు ట్రాక్టర్ లద్వారా తరలించారు. ఇష్టానుసారంగా రవాణా జరుగుతున్నా అధికార యంత్రాంగం



చూసి చూడనట్లు వ్యవహరిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
అధికారాన్ని అడ్డం పెట్టుకొని స్థానిక ఓ బడా నేత ఇసుక ట్రాక్టర్‌లను ఏర్పాటు చేసుకుని పట్టపగలే ఇసుక తవ్వకాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాజకీయ అండదండలతో దర్జాగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. సదరు ఇసుక అక్రమార్కులు ప్రభుత్వ యంత్రాంగానికి మామ్ముల్లు ఇస్తున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇంత జరుగుతున్నా ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వ యంత్రాంగం మాకెందుకులే అన్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారి తీస్తుందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ఇసుక అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రభుత్వ పనుల పేరిట ఇసుక రవాణా**

బిచ్కుంద మండలంలోని ఓ బడా నేత అండదండలతో ప్రభుత్వ పనులైన సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఇసుకను తరలిస్తున్నామని చెబుతూనే వందలాది ట్రిప్పుల ఇసుకను రవాణా చేస్తున్నారు.



**సిసి రోడ్లు ఎక్కడ నిర్మిస్తున్నారు? ..ఎన్ని మీటర్లు నిర్మిస్తున్నారు?**

ఇసుక ఎంత అవసరం. అనేవి ఏవి సంబంధం లేకుండానే కేవలం సిసి రోడ్లు నిర్మిస్తున్నం అని చెబుతూనే వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న సంఘటనకు బిచ్కుంద మండలం కేంద్రీకృతమైంది.

**ఎమ్మార్వో స్పందన కరువు**

బిచ్కుందలో జరుగుతున్న అక్రమ ఇసుక విషయమై ఎమ్మార్వో కు చరవాణి నందు సెలవు దినాన ఇసుక రవాణాకు ఎలా అనుమతులు ఇచ్చారు అని వివరణ కోరగా ఫోన్ కట్ చేయడం గమనార్హం

## రూపాయి ఫౌండేషన్ ఛాలెంజ్.?

కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25
హైదరాబాద్ దిల్సుఖ్ నాగరానికి చెందిన దంపతులు. నాగమళ్ళ అరుణ అనిల్ కుమార్ వీరు గత కొన్ని సంవత్సరాలనుండి అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది. ప్రతి పేద వారికి వీరు సహాయం చేస్తారు. వీరికి ఇద్దరు అమ్మయిలు బయట దేశాలలో మంచి పొజిషన్ లో సెట్ అయ్యారు. వీరి తల్లితండ్రుల జీవిత ఆశయం పేదవారికి సహాయం చేయాలి అని వీరికి అనాధ ఆశ్రమం ఉంది 30 నుండి 50 వరకు పిల్లలకు చదువు ఫుడ్ దుస్తులు అన్ని ఉచితంగా ఇస్తారు. ఇక్కడ చదువు కున్నవారు. మంచి ప్రభుత్వ ఉద్యగాలలో జాబ్ సంపాదించి కొందరు ప్రైవేట్ సెక్టార్ లో కూడా జాబ్ సంపాదించారు.

**రూపాయి. ఫౌండేషన్. వివరణ...!**

రూపాయి ఫౌండేషన్ కొద్దీ రోజుల క్రితం ప్రారంభం చేశారు ఛాలెంజ్ గా ఫౌండేషన్ ద్వారా ఒక రూపాయి కె పెళ్లి జర్పిస్తున్నారు. ఆది కూడా. మొదటి సారిగా దివ్యంగుల దంపతులకు వీరి వివాహం. చేపిస్తున్నారు. మార్చి 03.24 రోజు



ఫౌండేషన్ దంపతులు. అనిల్ కుమార్ అపర్ణ మాట్లాడుతు వీరి ఫౌండేషన్ ద్వారా ఇచ్చే ఒక్క రూపాయి. ఫౌండేషన్కు ఇస్తే ఇలా ఎన్నో కార్యక్రమంలు చేసి చూపిస్తాము అని ఛాలెంజ్ చేశారు మీకు. వీలైనంత సహాయం చేయండి. ఒక్క రూపాయి మాత్రమే. ఫోన్. పే. నంబర్ 92469576070. ఇది మా సోషల్ సర్వీస్ మాత్రమే. మేము సంపాదించుకోవడానికి మాత్రం కాదు. వీలైతే సహాయం చేయండి. కానీ విమర్శలు చేయకండి అని అన్నారు.

## ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్స్..?

**ఫీజులు ఇస్తేనే హాల్ టికెట్స్ ఇస్తాము**
**విద్యార్థులను అయోమయం చేస్తున్న కాలేజీ లు**
**కాలేజీ లపై అధికారుల నిఘా లేదు..(**
**పట్టించుకొని విద్యాశాఖ..?**
**ప్రైవేట్ స్కూల్స్ లోను అదే పరిస్థితి..?**
**ఇలాగైతే ఎలా, విద్యార్థి సంఘాల ఆందోళన**

కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 25
కామారెడ్డి జిల్లాలో ప్రవేటు జూనియర్ కళాశాలలు ప్రైవేటు స్కూళ్లు పరీక్షల ముందు ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తాము కళాశాలలోఫీజులు చెల్లిస్తేనే పాఠశాలలో పరీక్షలు రాయనిస్తాము అంటూ విద్యార్థులను బయ భ్రాంతులకు గురి చేస్తున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు వీరిపై కళాశాల యజమానియాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకుల డిమాండ్. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య కామారెడ్డి జిల్లా కన్వీనర్ శివప్రసాద్ మాట్లాడుతూ అడ్మిషన్ల ముందు మాయమాటలు చెప్పి ఇప్పుడు పరీక్షల ముందు ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థులకు పూర్తిగా ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని బయోబద్రం గురి చేస్తున్నారని అదేవిధంగా పాఠశాలలలో ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని కామారెడ్డి జిల్లాలో డీఈవో ఎంఈఓ లు ఇంటర్ బోర్డు అధికారులు మామూలు మత్తులో నిమగ్నమైన రాయన అన్నారు ఇప్పటికైనా ఇంటర్ బోర్డు విద్యా అధికారులు ప్రైవేటు కార్పొరేటు కళాశాలల పైన పాఠశాలల పైన చర్యలు తీసుకోకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు అలాగే కామారెడ్డిలో గుర్తింపు లేని పాఠశాలను కనీస సౌకర్యాలు లేక జూనియర్ కళాశాలలో ప్రైవేటు హాస్టల్ వసతి పేరుతో వేలాది రూపాయల వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు అడ్మిషన్ల ముందు స్కాలర్షిప్ ఇస్తే చాలు అన్నవారు స్కాలర్షిప్లు రానందున





విద్యార్థులు విద్యార్థులను పాఠశాలల ముందు నిలబెట్టి తల్లిదండ్రుల నుండి ఫీజుల్లో దోపిడీ చేస్తున్నారని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళాశాలల పైన చర్యలు తీసుకోవాలని అందరికీ పరీక్షలు రాసి విధముగా చూడాలని వారన్నారు లేకుంటే కళాశాలలో ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్, రాజేందర్, సంపత్, వీరేందర్, నిరంజన్ ,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిచ్కుంద మండల బిఆర్ఎస్‌పార్టీ సర్పంచ్లకు సన్మానించిన మాజీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ , జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

బిచ్కుంద ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని పెద్దదేవాడ



గ్రామంలో పెద్ద దేవాడ సర్పంచ్ శివానంద అప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల సర్పంచ్లకు ఘనంగా సన్మానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ %డ% జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ, కెసిఆర్ నాయకత్వం లో జరిగినటువంటి సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి, వివరిస్తూ, రాబోయే రోజుల్లో ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరుతూ, ప్రతి కార్యకర్తకు తానున్నానని , ఎవరు అధైర్య పడద్దని,



ప్రతి ఒక్కరికి గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని సభా ముఖంగా తెలియజేయడం జరిగింది.... పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు తానున్నానని ఎవరు భయపడద్దని అధైర్య పడద్దని చెప్పారు..... రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో రావడం జరుగుతుందని వివరించారు. అనంతరం బిచ్కుంద మండల బిఆర్ఎస్ పార్టీ సర్పంచులకు, ఉప సర్పంచ్ లకు , వార్డ్ మెంబర్లకు, ఎంపిటిసి లకు, సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో ఎంపీపీ , %గ్రూజ, =వా% చైర్మన్లు , మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు యువ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## యోగా కేంద్రానికి మూడు లక్షల రూపాయలు మంజూరు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25.
కామారెడ్డి జిల్లా కేంద్రంలో యోగా వార్షికోత్సవం లో పాల్గొన్న



బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తానాజీ రావు పడిగెలరాజేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ ద్వారా యోగ కేంద్రానికి మూడు లక్షల రూపాయలు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని యోగా గురువు రామ్ రెడ్డి అన్నారు. అందుకు బిఆర్ఎస్ నాయకుల సహకారం ఎంతో ఉందని అందుకే ఆ నాయకులను వార్షికోత్సవానికి ఆహ్వానించామన్నారు. యోగా ద్వారా సర్వరోగాలు దూరమై మనిషి ప్రశాంతంగా బ్రతకగలడని రామ్ రెడ్డి అన్నారు యోగాలో మెరుగైన ఫలితాలు సాధించిన వారికి ఆరోగ్యం బాగు పడుతుందని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో సమావేశమయ్యారు.

## టి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్

గాంధారి మండలం (ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 25
మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి



కాంగ్రెస్ పార్టీ బాట పట్టుతున్నారు. రోజురోజుకీ మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులైతున్నారు. ఇకపోతే పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఆదరణ రోజురోజుకీ తగ్గుతుందనే చెప్పాలి. అయితే పార్టీ మారిన వారిలో నేరలతాండ మాజీ సర్పంచ్ కమోది చందా నాయక్ మరియు ఉపసర్పంచ్ నర్సింగ్ ఎమ్మెల్యే మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరి వెంట పార్టీ సీనియర్ నాయకులు దశరథ్ నాయక్ ఉన్నారు.

## జగదంబా దేవి సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవం

గాంధారి మండలం (ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 25
మండల కేంద్రంలోని పెద్ద గుజ్జుల్ తాండాలో గల జగదంబ దేవి సేవలాల్ మహారాజ్ గుడి రెండవ వార్షికోత్సవాన్ని నాయకులు



మరియు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమంతో పాటు నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తానాజీ రావు, గాంధారి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ యాదవ్ నాయకులు వసంతరావు, మోతిరామ్ నాయక్ సుభాష్ మరియు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి ని కలసిన దళిత బంధు లబ్ధిదారులు

కామారెడ్డి జిల్లా క్రైమ్ ప్రతినిధి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25
కామారెడ్డి జిల్లాలోని రెండవ విడత దళిత బంధు లబ్ధిదారులకు నిధులను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను కామారెడ్డి నియోజకవర్గ రెండవ విడతలో మంజూరు అయిన దళిత బంధు లబ్ధిదారులు శనివారం వినతి



పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి విక్రమార్క సానుకూలంగా స్పందించి, ప్రభుత్వం దృష్టిలో దళిత బంధు పథకంలో ఫ్రీజ్ అయిన నిధులు ఎవరికైతే సగభాగం మంజూరై, కొంతమందికి పెండింగ్ లో ఉన్నాయో అవి పూర్తిగా నిధులు మంజూరు చేసిన తర్వాత రెండో విడతలో కొన్ని నియోజక వర్గాలలో ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసినటువంటి లబ్ధిదారుల విషయమై ప్రభుత్వం ఇంకా ఎలాంటి ఆలోచన చేయలేదని, ముందు ముందు ఆలోచిస్తామని బట్టి విక్రమార్క తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకణాల రవీందర్, స్వామి, నర్సింలు, నర్సింలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

ఎల్లారెడ్డి ఫిబ్రవరి - 25(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో నేడు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆదివారం విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. 1, 2, 3వ వార్డులలో అంబేద్కర్ చౌరస్తా నుండి దేవున్ పల్లి గ్రామం వరకు గాంధీ చౌక్, నుండి మోడల్ స్కూల్ పోలీస్ స్టేషన్ నుండి పెద్ద మజీద్, ఇనామ్దర్ గల్లి వరకు విద్యుత్ ఉండదని అన్నారు. 11 కేవీ లైనుకు తీగలకు కొన్ని చెట్ల కొమ్మలు కొట్టడం జరుగుతుంది, కాబట్టి వినియోగదారులు సహకరించగలరని వారు కోరారు.

## 28న జరిగే విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలి

### బీజేపీ న్యాల్కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్

జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )
శాసనసభ నియోజకవర్గ ఆదివారం స్థానిక న్యాల్ కల్ మండలం లోని ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమంలో బీజేపీ న్యాల్కల్ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ



సందర్భంగా ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 28 నాడు జరిగే విజయ సంకల్ప యాత్ర విజయ వంతం చేయాలి అని వారు అన్నారు. ఈ సందర్భంగా గోడ పత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్, పాలింకార్, శ్రీకాంత్, రాము, ఓనం రెడ్డి సంతోష్ రెడ్డి, మహేష్, పాండురంగ రెడ్డి, వాసు, మడివల్ అరవింద్, చౌహన్, శివకుమార్, దావలాప్ప, నర్సింలు, వీరన్న పాటిల్, నాగశెట్టి తదితరులు ఉన్నారు.

## శ్రీ కేతకి జాతరకు పగడ్బందీ ఏర్పాట్లు

### – జహీరాబాద్ ఆర్డీవో రాజు

ఝరాసంగం, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )
జిల్లాలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ వారు మార్చ్ 5 నుంచి జరగనున్న నవాహ్నిక బ్రహ్మోత్సవాలకు ఎలాంటి అవక తవకలు లోటుపాట్లు ఉ



ండొద్దని అధికారులు సమన్వయంతో పని చేయాలని జహీరాబాద్ ఆర్డీవో రాజు ఆదేశించారు. శనివారం ఆలయ ఆవరణంలో వివిధ శాఖల అధికారు లతో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఇతర ప్రాంతాల భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందుకు ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దన్నారు. వివిధ శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేపట్టి ఉత్సవాలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆలయానికి వచ్చే ప్రధాన రోడ్డు మార్గాలను మరమ్మతులు, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పల్లకి వెళ్లే మార్గాల్లో విద్యుత్ అలంకరణ, మరుగుదొడ్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖ వారి ఆదేశించారు.కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ కమిషనర్ శివరాజ్, ఎంపీపీ దేవదాస్, జడ్పిటిసి వినీల, మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, తహసిల్దార్ సంజీవ్రవు, ఎంపీడీవో సుధాకర్, ఆలయ ఈఓ శశిధర్, ఎస్సై రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న నీలం మధు

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25
మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో గల శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ఆదివారం



రోజున అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు పూజారి శివప్ప సిబ్బంది వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నీలం మదుకు స్వాగతం పలికారు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షం వలన ప్రజలందరూ సుఖసంతోషాలుగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు

## ఎస్టీ జాన్స్ స్కూల్ మొదటి వార్షికోత్సవం వేడుకలు

మనోహరబాద్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి.





మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం కాళ్ళకల్ గ్రామంలో ఎస్టీ జాన్స్ స్కూల్ ఆవరణలో మొదటి వార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు చేయడంతో తల్లిదండ్రులు అబ్బురపరిచే విదంగా నృత్యాలు చేయడంతో ఆనందోత్సాహాలతో చప్పట్లు కొడుతు ఉత్సాహంగా కార్యక్రమాలు తిలకించారు.
ఈ కార్యక్రమంలో మహీంద్రా యూనివర్సిటీ ఫార్మర్ వైస్ ఛాన్సలర్, డాక్టర్ వి బాలకిష్టారెడ్డి, మెదక్ జిల్లా విద్యా అధికారి రాధాకృష్ణ,తూప్రాన్ డిఎస్పి. వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యా అధికారి బుచ్చా నాయక్,ఎంపిపి నవనితరవి,ఎంపీటీసీ నత్తి లావన్యమల్లేష్,మాజీ సర్పంచ్ నత్తి మల్లేశ్, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రాజు,కె శ్రీనివాసచౌదరి, టిఆర్ఏఎస్ఎంఏ మెదక్ అధ్యక్షులు టిఆర్ఏఎస్ఎంఏ తూప్రాన్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి,మంజుల రెడ్డి, తోటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## జహీరాబాద్ సీఐటీయూ పారిశ్రామిక క్లస్టర్ కాంట్రాక్ట్ వర్కర్స్ సదస్సు

### పరిశ్రమల్లో శాశ్వత స్వభావంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### కార్మిక చట్టాలను అమలు చేయని పరిశ్రమ యజమానుల పై చర్యలు తీసుకోవాలి

### కనీస వేతనం 26వేలు అమలు చేయాలి

### సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ డిమాండ్

జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్)
ప్రాంతంలోని అనేక పరిశ్రమల్లో శాశ్వత పని స్వభావం కలిగిన ప్రాంతాల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తూ కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నాయని, శాశ్వత స్వభావం కలిగిన స్థానాల్లో



కాంట్రాక్ట్ కార్మికులను వినియోగించరాదని పర్మినెంట్ చేయాలని, సమానపనికి సమాన వెతనం ఇవ్వాలని సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి మహిపాల్ డిమాండ్ చేశారు. ఆదివారం శ్రామిక్ భవన్ లో ఏర్పాటు చేసిన పారిశ్రామిక కాంట్రాక్ట్ కార్మికుల సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ.... జహీరాబాద్ ప్రాంతం లోని అనేక పరిశ్రమల్లో కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత స్వభావం గల పనుల్లో వినియోగించి ఉత్పత్తి చేస్తున్నారని, వీరికి చట్ట ప్రకారం రావలసిన సమాన పనికి సమాన వేతనం కాని, పర్మినెంట్ కానీ చేయ కుండా శ్రమ దోపిడీ చేయడం సరైనది కాదని, కార్మిక చట్టాలు అమలు చేయ కుండా కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్న యాజమాన్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక



చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కనీస వేతనాల జీవోలను మారుస్తూ తెచ్చిన వాటిలో ఏ ఒక్క దాంట్లో కూడా కనీస వేతనాలు పెరిగే అవకాశం లేదని, తక్షణమే జిఓ లను సవరించి 26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టాలను అమలు చేయని యాజమాన్యాల పై కార్మిక శాఖ, ఫ్యాక్టరీస్ ఆఫ్ ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల సీఐటీయూ నాయకులు నరేష్, సందీప్ రెడ్డి, విజయ కుమార్ మల్లేశం, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్ర గోడపత్రిక ఆవిష్కరణ

### ఫిబ్రవరి 28న విజయ సంకల్ప బస్సు యాత్ర

### కేంద్ర ప్రభుత్వ పతకాలు ఇంటింటికీ చేరడమే లక్ష్యం

జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )
స్థానిక మొగుడం పల్లి మండలం హనుమాన్ టెంపుల్ బీజెపి



మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా యాత్ర ప్రముఖు నౌ బాద్ జగన్నాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమా అనిల్, ముఖ్యఅతిథులుగా రావడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల బిజెపి జనరల్ సెక్రెటరీలు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జులు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు రావడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనెల 28 నాడు జరిగే విజయ సంకల్ప బస్సు యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా వచ్చిన యాత్ర ప్రముఖ నౌబజ్ జగన్నాథ్, కి బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమా అనిల్ కు ధన్య వాదాలు చెప్పడం జరిగింది. యాత్ర ప్రముఖ్ నౌ బాద్ జగన్నాథ్, విజయ సంకల్ప బస్సు యాత్ర గోడ ప్రతులను మొగుడంపల్లి మండలంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, నౌబాద్ జగన్నాథ్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్ ఆవిష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా యాత్ర ప్రముఖ్, నౌబాద్ జగన్నాథ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ మారో సారి ప్రధాని కావలనే ఉద్దేశంతో కలిసి కదులుదాం – మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ని గెలిపిద్దాం అనే లక్ష్యంతో బీజేపీ తెలంగాణ నిర్వహిస్తున్న విజయ సంకల్పయాత్ర రాజ రాజేశ్వర క్లస్టర్ కి సంబంధించిన యాత్ర ఈనెల 28న జహీరాబాద్ నియోజకవర్గంలో ప్రతి మండలంలో విజయ సంకల్ప యాత్రను ఘనంగా విజయవంతం చేయాలని నౌ బాద్ జగన్నాథ్ కోరారు. నియోజకవర్గంలోని ప్రతి బీజేపీ కార్యకర్త, మోదీ అభిమాని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లోకసభకు చాగండ్ల సై.. మెదక్ సీటుపై ఆశలు

### బిఆర్ఎస్ నుంచి టికెట్ కోసం ప్రయత్నాలు

### అవకాశం రాకుంటే పార్టీ మారేందుకు సిద్ధం

### మెదక్ జిల్లాతో చాగండ్లకు అనుబంధం

### చేసిన సేవ కార్యక్రమాలు గెలుపుకు కలిసోచ్చే అవకాశం

తొగుట, ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):
ప్రజా సేవ కార్యక్రమాలతో రాజకీయాల్లోకి వచ్చిన చాగండ్ల నరేంద్రనాథ్ లోకసభ ఎన్నికల్లో మెదక్ టికెట్ ను ఆశిస్తున్నారు. మెదక్ జిల్లా ప్రజలతో మంచి సంబంధాలు ఉండడం, తను చేసిన సేవ కార్యక్రమాల భరోసాతో బరిలోకి దిగితే విజయం ఖాయమని పోటీకి సై అంటూ టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో మెదక్ నుండి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందారు. ప్రస్తుతం పోటీ చేస్తే సానుభూతి కూడా కలిసోస్తుందని ఆశాభావంతో ఉన్నట్లు తెలుస్తుంది.



**మెదక్ జిల్లాలో చాగండ్ల సేవలు**

ఉమ్మడి మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ నేత చాగండ్ల నరేంద్రనాథ్ పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గంలో 71 పేదలకు పెళ్లిళ్లు, చేగుంటలో 201 పెళ్లిళ్లు, మెదక్ లో 501 పెళ్లిళ్లు, ముప్పై మండలాల్లో వాటర్ ప్లాంట్లు, అలాగే మండలాల్లో మహిళలకు ఉ చితంగా కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు. అనంతరం మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. జిల్లాలో హెల్త్ సెంటర్లు, ప్రతి గ్రామంలో విధిలైట్లు ఏర్పాటు చేశారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు అందజేశారు. అలాగే మహిళ సంఘాలకు బీరువాలు, టేబుళ్లు, కార్పెట్లు అందించారు. అలాగే పేదలు మృతి చెందితే తక్షణమే తనవంతుగా ఆర్థిక సహాయం అందించారు. వివిధ రంగాల కార్మికులకు ఆర్థిక సహాయంతో పాటు పండుగలకు దుస్తులు అందించారు. ప్రజా సేవ కార్యక్రమాలతో మెదక్ జిల్లాలో తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు.

**మెదక్ సీటుపై చాగండ్ల గురి**

త్వరలోనే జరగనున్న లోకసభ ఎన్నికల్లో చాగండ్ల నరేంద్ర నాథ్ మెదక్ ఎంపిగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. బిఆర్ఎస్ లో కీలకమైన నేతగా పనిచేస్తూ వస్తున్నారు. పార్టీ అదేశిస్తే మెదక్ నుండి పోటీకి సిద్దమని చాగండ్ల తన సన్నిహితులతో చెప్పుకుంటున్నారు. ఇప్పటికే తన ఆలోచనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకపోయినట్లు తెలుస్తుంది. కాగా పార్టీ నుండి అవకాశం రాకపోతే పోటీ చేయాలా లేదా డైలామాలో ఉన్నట్లు తన వర్గం నేతలు చెబుతున్నారు. 2014 లోకసభ ఎన్నికల్లో మెదక్ నుండి పోటీ చేసి విజయశాంతి పై ఐదు వేల స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారు. అనంతరం 2014 ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ లో చేరారు. అప్పటి నుండి పార్టీలో కీలకమైన నేతగా పనిచేస్తూ వస్తున్నారు. కొన్ని రోజులుగా రాజకీయంగా దూరం ఉంటున్న లోకసభ ఎన్నికల వేళ చాగండ్ల మెదక్ సీటుపై గురి పెట్టారు.

**అవకాశం రాకుంటే..?**

మెదక్ లోకసభ నుండి టికెట్ అవకాశం రాకుంటే పార్టీ మారే యోచనలో చాగండ్ల ఉన్నారని విశ్వసనీయ సమాచారం. బిఆర్ఎస్ కు రాష్ట్రంలో మెదక్ సిటు తప్ప మరెక్కడా అంత అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం వల్ల మెదక్ సీటుపై ఉమ్మడి జిల్లా బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఇప్పటికే ఆర డజన్ మంది మెదక్ టికెట్ ను ఆశిస్తున్నారు. స్వయంగా కేసీఆర్ మెదక్ ఎంపిగా పోటీకి దిగితే బిఆర్ఎస్ లో ఉండి కేసీఆర్ గెలుపుకు కృషి చేస్తానని, లేదంటే తమకు అవకాశం ఇవ్వకుంటే రాజకీయంగా పార్టీ మారాలా వద్దా ఆలోచనలో చాగండ్ల ఉన్నట్లు తన సన్నహిత వర్గం చెబుతున్నారు.


## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :
పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు జంగిటి నర్సింహులు తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు తడకపల్లి గ్రామానికి చెందిన పార్టీ యువజన విభాగం సీనియర్ నాయకులు అంబటి మహేష్ గౌడ్ కూతురు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, శోక సంద్రం లో ఉన్న కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు..అండగా ఉంటానని భరోసా నిచ్చారు. సిద్దిపేట పట్టణానికి చెందిన యువజన విభాగం నాయకులు చేపూరి శేఖర్ గౌడ్ తండ్రి కి ఇటీవల గుండె ఆపరేషన్ కాగా శంకర్ నగర్ లోని వారి నివాసం కు వెళ్లి పరామర్శించారు.



## ఏసీపీ బాలాజీకి రామకోటి పుస్తకం అందజేసిన సంస్థ అధ్యక్షుడు రామకోటి రామరాజు

రాయపోల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):
రామ నామమే శాశ్వతమని, ప్రతి ఒక్కరిచే రామ నామాన్ని లిఖింపజేస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు ఆదివారం నాడు గజ్వేల్ ఏసీపీ బాలాజీ గారిని కలిసి రామకోటి పుస్తకాన్ని అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక కల్యాణార్థం నేను తల పెట్టిన 1000కోట్ల లిఖిత రామకోటి మహాయజ్ఞంలో అందరిని భాగస్వాములను చేయడమే నా లక్ష్యం అన్నారు. పీఠాధిపతులు, రాజకీయ నాయకులతో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులకు కూడా రామకోటి పుస్తకాన్ని అందించానని అందరూ కూడా రామకోటి లిఖిస్తున్నారని తెలిపారు.




## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట రీజియన్ రీజనల్ కాన్ఫరెన్స్ స్థానిక టీటీసీ భవన్ లో నిర్వహించారు . %ూ×దీజూూ% జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి నాయకులతో పాటు యూనియన్ బ్యాంక్ సిద్దిపేట రీజియన్ రీజనల్ హెడ్ మరియు ఇతర ఉద్యోగులు సుమారు 250 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా %ఖదీూజుఖూ% చైర్మెన్ కామ్రేడ్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ముక్త కంఠంతో బ్యాంకుల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఖండించారు దానితోపాటు బ్యాంకుల లో పని ఒత్తిడి ఎక్కువగా ఉంది కనుక సరైన సంఖ్యలలో పెర్మనెంట్ ఉద్యోగుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు %ఖదీూజుఖూ% ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సమద్ ఖాన్ మాట్లాడుతూ మన యూనియన్ ఎప్పుడూ మన సభ్యుల అభివృద్ధికి , సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఉద్యోగులకు బ్యాంక్ కల్పిస్తున్న ఆరోగ్య బీమా పథకాన్ని ఎలా అపద సమయంలో ఎలా వాడుకోవాలో అందరికీ అర్ధం అయ్యేలా వివరించారు.యూనియన్ బ్యాంక్ సిద్దిపేట రీజియన్ గత ఏడాదే ఏర్పాటు జరిగింది అని అప్పటి నుండి ఎక్కడ ఉన్న 63 బ్రాంచ్ లతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు బ్యాంక్ సేవలు అందుబాటులోకి




తీసుకురావడం జరిగింది అని రీజనల్ మేనేజర్ వికాస్ తెలియజేశారు. రాబోయే 3సంవత్సరాల కాలానికి మన సిద్దిపేట రీజియన్ కి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. దీనిలో బోండ్ల శ్రీనివాస్ రీజినల్ సెక్రటరీగా మిగితా సభ్యులు ఇతర పోస్ట్ లకు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త టీమ్ రీజనల్ సెక్రెటరీ శ్రీనివాస్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఎప్పుడూ పేద,మధ్యతరగతి వర్గాల ఆర్థిక అవసరాలను తీర్చడానికి ముందు ఉంటుందని తెలుపుతూ, నన్ను రీజనల్ సెక్రెటరీ గా ఎన్నుకోవడం ఎంతో సంతోషకరం అని తప్పక సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ నేను, నా టీమ్ ముందు ఉంటుందని సభ్యులందరికీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ ఖాన్, సెక్రటరీ రాజగోపాల్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఈశ్వర్, రీజినల్ సెక్రటరీ శ్రీనివాస్ , నాయకులు సిద్ధులు, రవీందర్ రెడ్డి ,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో యువకుడు మృతి

మర్కూక్ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)
తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ షాక్ కు గురై యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గంగాపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. మర్కుక్ ఎస్ఐ సి. హెచ్. మధుకర్ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన నీరుడి రాజు(27) ఆదివారం మద్యాహ్నం సమయంలో తమ సోంత పోలానికి నీళ్ళు పెడాదామని వెళ్ళాడు. కొండ పోశమ్మ కాలువలో వెసిన మోటార్ నడవక పోవడంతో దిగి మరమత్తులు చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. ఇది గమనించిన చూట్టూ ప్రక్కల ఉన్న రైతులు కుటుంబ సభ్యులకు,పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న దీంతో పోస్టమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అందరితో కలసి మెలసి ఉండే రాజు మృతి చెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.ఈ మేరకు మర్కుక్ ఎస్ఐ సి.హెచ్ మధుకర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కోనసాగిస్తున్నారు.



## నేడు చాప్టా(కే)లో మహాపడి పూజ

కంగ్టి,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)
కంగ్టి మండల పరిధిలోని చాప్టా(కే) గ్రామంలో ఫిబ్రవరి 26 న శివ దీక్ష స్వాముల మహాపడి పూజను నిర్వహిస్తున్నట్లు గ్రామ సన్నిధానం



స్వాములు చెప్పారు. నేడు 26వ తేదీన శివ దీక్ష స్వాములందరు కలిసి చాప్టా( కే) గ్రామం లో స్థానిక హనుమాన్ మందిరంలో మహాపడి పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని, కావున మండల పరిధిలోని శివ స్వాములతో పాటు వివిధ మండలాలు,నియోజకవర్గంలో, ఉన్న స్వాములందరు అధిక సంఖ్యలో పాల్గొని మహాపడి పూజను విజయవంతం చేయగలరని చాప్టా(కే) శివ దీక్ష స్వాములు, గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

# పత్తాలేని హాస్టల్ వార్డెన్

- విద్యార్థుల సమస్యకు దారేది!
- పట్టించుకోని పాలకులు అధికారులు

తాండూర్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో కొనసాగుతున్న ఎస్సీ బలుర వసతి గృహంలో పనిచేస్తున్న వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో సైతం హాస్టల్




వార్డెన్ పట్టించుకోకపోవడంతో ఎస్సీ బాలుర వసతి గృహంలోని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ సమస్య వచ్చినా ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితిలో ఉన్నామంటూ అక్కడి విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం స్థానికంగా ఉండే సర్పంచుల పదవీకాలం ముగియడంతో వసతి గృహంలో మంచినీటి సదుపాయంతో పాటు భోజనాల విషయంలో ఎవరు పట్టించుకోవడంలేదని విద్యార్థులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. వసతి గృహంలో ఇలాంటి సమస్యలు ఉంటే చదువు ఎలా సాగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆవేదనకు గురవుతున్నారు.



## శ్రీ సాక్షి గణపతి, పంచనాగుల విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రోహిత్ మహారాజ్

బషీరాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)

బషీరాబాద్ మండలం నావంద్గీ గ్రామంలోని కాగ్నా నది ఒడ్డున గలా శివాలయంలో ఆదివారం రోజు శ్రీ సాక్షి గణపతి, పంచ నాగుల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా ఇవాళ విగ్రహాలకు జలదివాసం హెూమం, కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ యువ నాయకుడు, విగ్రహ దాత శ్రీ యం,రోహిత్ మహరాజ్,సీనియర్ నాయకులు వీరన్న, పవన్ ఠాకూర్, సాయిలు గౌడ్, నరేష్ , కొండల్ రెడ్డి శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ దశ కీలకం

- క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకుంటారు
- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఎన్. శుభప్రద్ పటేల్

వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి): విధ్యార్థి లక్ష్య సాధనకు ఇంటర్మీడి యట్ కీలకమని,ఈ దశలో ఇష్టపడి కష్టపడి క్రమశిక్షణ తో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరగలరని






తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ సభ్యుడు నూలి శుభప్రద్ పటేల్ అన్నారు. శనివారం వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో సీనియర్ విద్యార్థులకు,జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కో లు(ఫేర్ వెల్ పార్టీ) కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు భవిష్యత్తు లో ఏ స్థాయికి ఎదిగిన తమ తల్లిదండ్రు లను, విద్యాబుద్ధులు చెప్పిన అధ్యాపకులను మరువరాదని ఉద్భోదించారు. ఇరువది మూడు సంవత్సరాలుగా వికారాబాద్ ప్రాంతంలో వికాస్ కళాశాల సేవయే పరమావధిగా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. కార్యక్ర మంలో తెలంగాణ ప్రైవేట్ జూని యర్ కళాశాలల యాజమాన్య సంఘం ఉ మ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మన లక్ష్యం చేరాలంటే ప్రమాణాలతో కూడిన విద్య అవసరమని, సగటు చదువులు సరిపోవని అన్నారు. ప్రణాళికా బద్ధంగా చదివి ఉన్నత స్థితికి చేరాలని కోరారు. మన లక్ష్య సాధనకు మన సమస్యలు ఏవి అడ్డంకులుగా భావించరాదని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఎదో ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి సాదన చెస్తే మనం ఉన్నత స్థానానికి చేరవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉమారాణి, ప్రభాకర్రెడ్డి, రాంచందర్, రాములు, చిన్నికృష్ణ, సురేశ్, కృష్ణ, కళావతి, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు. కార్య క్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరింపజేశాయి.

## శ్రీ బొంబాయి కళ్యాణ హాజీ ఓలగ్ షా బాబా ఉర్సు ఉత్సవాలు.

మోమిన్ పెట్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) హాజీ హాజీ మూల హాజీ మౌలాగ్ బాబా ఉర్సు ఉత్సవలో మొరంగపల్లి వెల్చాల్ దుర్గం చెరువు కేసారం చుట్టుపక్కల గ్రామాల నుండి అనేకమంది కదిలి రావడం జరిగింది.ఉర్సు



కార్యక్రమంలో కుస్తీ పోటీల్లో గెలుపొందిన వారిలో మొదటి బహుమతి ధకించుకున్న హైదరాబాద్ కు చెందిన కుష్టి వీరుడు రెండో బహుమతి మహారాష్ట్ర చెందిన కుర్తి వీరుడు మొదటి బహుమతి 11000 వేల రూపాయలు వెల్చల్ గ్రామ డైమండ్ లీడర్ మధుసూదన్ రెడ్డి.చేతుల మీదుగా మొదటి బహుమతి ఇవ్వడం జరిగింది. రెండో బహుమతి 5000 రూపాయలు.విజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.గెలుపొందిన మహారాష్ట్ర వీరుడు మహారాష్ట్ర నుంచి 30 మంది కర్ణాటక కంచి 20 మంది హైదరాబాద్ నుంచి 20 మంది. కుస్తీ ఫైనల్ పోటీలో పాల్గొనరని నిర్వాహకులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో శ్రీ శిరువటి అంజయ్య స్వామి వారి ఆధ్వర్యంలో ఈ యొక్క జాతర చేయడం జరిగింది వచ్చిన వారికి అన్నదాన కార్యక్రమం చేయడం



జరిగిందిని ముఖ్య అతిథులు.వెల్చల్ మధుసూదన్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి.ఇబ్రహీం.రమేష్ గ్రామ పెద్దలు. మొరంగపల్లి గ్రామ ముఖ్యఅతిథితులుమల్ రెడ్డి డైనమిక్ మానేయ్యా,మొరంగపల్లి గ్రామ పెద్దలు చిన్నలు దుర్గం చెరువు గ్రామ పెద్దలు.ఎంపీటీసీ కుశల్ కుమార్ ఎల్ మోహన్ గ్రామ పెద్దలు చిన్నలు పాల్గొన్నారు.వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వెల్చల్ గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు.జాతర కార్యక్రమానికి వందలాదిమంది రావడంతో అంజన్న స్వామి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎల్లవేళలా బాబా మీకు తోడుగా ఉంటాడని ఆయన అన్నారు..

## వివాదాలు, ఉద్యోగుల అభ్యంతరాలపై కమిటీ అధ్యయనం..!

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" 317 జీవోపై కేబినెట్ సబ్ కమిటీ పట్ల హర్షం ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించిన ఉద్యోగులు

నందిగామ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని కొత్త జోన్లు, కొత్త జిల్లాలకు అనుగుణంగా ఉ ద్యోగుల సర్దుబాటు కోసం గత ప్రభుత్వం ఉద్దేశించిన జీవో నంబర్ 317పై ఆందోళనల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందనీ, ఉద్యోగుల అభ్యంతరాల దృష్ట్యా మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసిందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. 317 జీఓ పట్ల బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ను క్యాంప్ కార్యాలయంలో కలుసుకొని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానించారు. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి దామోదర, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉంటారు. 2021లో ఇచ్చిన జీవో 317, జీవో 46పై వివాదాలు, ఉద్యోగుల అభ్యంతరాలపై ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుందనీ శంకర్ అన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 317పై ఉద్యోగుల అభ్యంతరాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం పట్ల బాధిత ఉపాధ్యాయులైన మహేందర్ రెడ్డి, అమరేశ్వర్, కె శ్రీనివాస్, రాములు, దత్తాత్రేయ, శశిధర్, రమేష్, ప్రకాష్, నీరజ, శ్రావణి, సుకన్య, పద్మలత తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగుల శాశ్వత కేటాయింపు కోసం గత ప్రభు త్వం జీవో 317 ద్వారా ఏకపక్షంగా విడుదల చేసిన మార్గదర్శకాల కారణంగా పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా



నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యలను అధ్యయనం చేసి పరిష్కారాలను సిఫారసు చేయటం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువులోనే కాకుండా అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### విశ్వం ఎడ్యు టెక్ స్కూల్ ల్యాబ్ డైరెక్టర్ రవికుమార్

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) : గణితశాస్త్రంలో విద్యార్థులు రాణిస్తేనే వారు ఏదైనా సాధించగలరని విశ్వం ఎడ్యు టెక్ స్కూల్ ల్యాబ్ డైరెక్టర్ రవికుమార్ సీఈఓ హరిచరణ్ అన్నారు. విశ్వం ఎడ్యు టెక్




స్కూల్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మ్యాక్స్ పేరిట స్టేట్ లెవెల్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా విధానానికి అనుగుణంగా విద్యార్థులు మారాలని సూచించారు. విద్యార్థులు మాక్స్ క్యాలిక్యులేటర్ కంటే ముందుగా మంచి నైపుణ్యతతో క్యాలిక్యులేటర్ చేయడానికి విద్యార్థులకు అబాకస్ ఎంతో ఉపయోగపడుతుందని మెదడు ఆలోచించే విధానంలో కూడా వేగం పెరుగుతుందని తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర వ్యాప్తంగా 170 పాఠశాలల్లోని 400 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంట్లతో పాటు సర్టిఫికెట్లను అందజేశారు నిర్వాహకులు. విద్యార్థులకు కంప్యూటర్ ఇంగ్లీష్ నాలెడ్జ్ తో పాటు అబాకస్ కూడా ఎంతో ముఖ్యమని అప్పుడే వారు అన్ని రంగాలలో రాణిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యు టెక్ సంస్థ వ్యవస్థాపకులు పిపిఆర్ ప్రసాద్ తస్మా అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్ లో కొలన్ హన్మంత్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో పేదలకు సర్వే నెంబర్ 578, 580లో స్థలాలు ఇవ్వడం జరిగింది

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లో కొలన్ హన్మంత్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో పేదలకు సర్వే నెంబర్ 578, 580లో స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలో గల లక్ష్మీనగర్-2, అంబెద్కర్-2 వాసులకు భూమి పట్టాలు, ఎలక్ట్రికల్ స్తంబాలు, బోర్ ఉన్నా వారు కట్టుకున్న ఇళ్లను గత ప్రభుత్వంలో కూల్చివేసినారని వారు సిపిఐ నాయకులు ఏసురత్నం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి వారి సమస్యను పరిష్కరించాలని కోరగా వెంటనే హన్మంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.యాదయ్య, కె.మల్లేశం, భిక్షపతి, నదీమ్ పాషా, శ్రీను, భాస్కర్, సత్యనారాయణ,



బాగారెడ్డి, అచ్చిరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు ఆర్టిసి బస్టాండ్ లో ప్రయాణికులతో మాట్లాడుతూ వాళ్ళ సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు ఆర్టిసి బస్టాండ్ ఆవరణలో



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం అమలవుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. సోమవారం బస్టాండ్ ఆవరణలో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అక్కడే ఉన్న మహిళా ప్రయాణికులతో మాటామంతి కలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం ఎలా సాగుతుందని మహిళలతో ముచ్చటించారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు మహిళలు సమాధానం ఇస్తూ ఉచిత బస్సు ప్రయాణం చాలా బాగుంది సార్ అంటూ నవ్వుతూ బదులిచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం ఎలా సాగుతుంది... ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా.. అని వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రయాణ సమయంలో ఆధార్ ఇతరత్రా గుర్తింపు కార్డులు చూపిస్తే ఉచిత ప్రయాణం సాఫీగా కొనసాగుతుందని మహిళలు బదులిచ్చారు. అనంతరం మహిళల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కొడంగల్ నూతన ఎంపీడీవో గా ఉషశ్రీ బాధ్యతలు స్వీకరణ

కోడంగల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ మండల ఎంపీడీవో గా ఉషశ్రీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు కోడంగల్ ఎంపీడీవో గా పనిచేసిన పాండును పూడూరు మండలానికి బదిలీ కావడంతో పూడూరు మండల ఎంపీడీవో గా ఉన్న ఉషశ్రీ నీ కొడంగల్ ఎంపీడీవో గా నియమించ డంతో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు . అనంతరం ఎంపీడీవో అధికారులు, సిబ్బంది, తదితరులు ఎంపీడీవో ఉషశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు



## రైల్వే స్టేషన్లో తనిఖీలు నిర్వహించిన బాంబ్ డిస్పోజబుల్ టీమ్

- వికారాబాద్ ప్రతినిధి,ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి): జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి అదేశాల మేరకు జిల్లా బాంబ్ డిస్పోజబుల్ అండ్ డాగ్ స్క్వాడ్ అధికారులు ఆదివారం తాండూర్,



వికారాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. అనుమానస్పదమైన వస్తువులు జిల్లాలో ఎక్కడైనా అనుమానస్పదమైన వ్యక్తులు కనిపిస్తే పోలీస్ అధికారులకు గాని డైల్ 100 కు గాని సమాచారం అందించాలని ఎస్పీ కోటిరెడ్డి తెలియజేశారు.

## రెడ్డి ఘనపూర్ క్రికెట్ టోర్నమెంట్లో విన్నర్ టీం రెడ్డి ఘనపూర్

### రన్నర్ టీం బషీరాబాద్ బాజీ నగర్ బహుమతులు ప్రధానవసం చేసిన గ్రామ పెద్దలు

బషీరాబాద్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) బషీరాబాద్ మండలం రెడ్డి ఘనపూర్ గ్రామంలో గత కొన్ని రోజులుగా నాలుగు మండలాల నుంచి క్రికెట్ టీములు నువ్వా నేనా అన్నట్టు ఆదివారం రోజు సెమీఫైనల్ నుంచి ఫైనల్ కు చేరుకున్న రెడ్డి





ఘనపూర్ వర్సెస్ బషీరాబాద్ బాజీ నగర్ రెండు జట్లు తలపడి ఉ త్కటంగా జరిగిన క్రికెట్ పోటీలో ఓర ఓరిగా రెండు రన్సుతో విన్నర్ గా (మొదటి బహుమతి) రెడ్డి ఘనపూర్ గెలుపొందగా, రన్నర్ గా బషీరాబాద్ బాజీ నగర్ రెండవ (,బహుమతిగా )నిలిచింది ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఈ టోర్నమెంట్ ప్రోత్సహించినవారు వెంకట్ రెడ్డి, దస్తప్ప, నరేందర్ ముదిరాజ్ బీసీ సంఘం అధ్యక్షుడు, బహుమతులు ట్రోఫీ,ప్రధానోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటప్ప, పోచయ్య, గోవింద్ ఎన్ అశోక్ సుదర్శన్ అల్తాఫ్ ఆనంద్ టైలర్, నర్సింలు, నర్సింలు, అశోక్, రాజు పాష, వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు,

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీటీసీ కొమ్ము కృష్ణ

నందిగామ, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి): నందిగామ మండల కేంద్రంలోని 7వ వార్డులో వార్డు సభ్యులు చించేటి శ్రీలత శివకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా సీసీ



రోడ్డు పనులను ఎంపీటీసీ కొమ్ము కృష్ణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మగళ్ల నరసింహ, జంగయ్య, చంద్రశేఖర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా భాధ్యతలను స్వీకరించిన ఎస్ ఐ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

ఎల్బీ నగర్ నియోజకవర్గం ప్రజా జ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 25: చైతన్యపురి పీస్ పరిధిలో కొత్తగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన చైతన్యపురి, కొత్తపేట్ డివిజన్ బిఆర్ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి,లింగాల రాహుల్ గౌడ్,కృష్ణ, నరేష్,కిషన్,చక్రం నాగరాజ పటేల్, జలంధర్, కిరణ్, నరేష్, శశి, భాస్కర్,నవీన్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# స్వర్ణకారుడి మృతి పట్ల దిగ్భ్రాంతి

సిరిసిల్ల, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి):
సిరిసిల్ల పట్టణంలో శనివారం స్వర్ణకారుడు శ్రీరామోజు కృపాచారి అనారోగ్యంతో మృతిచెందగా, స్వర్ణకార సంఘం నాయకులు ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృపాచారి మృతి బాధాకరమని, స్వర్ణకార సంఘానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు చేన్నోజు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి వెగ్గలం గోపి, బులియన్ మార్కెట్ అధ్యక్షులు చొప్పదండి నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రమేష్, సుంకోజు రాజు, రఘు, రంజిత్, తదితర స్వర్ణకార సభ్యులు ఉన్నారు.



# ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) :
తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కథలాపూర్ మండల కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముదిరాజు ఆత్మీయ సమ్మేళనంలో ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. తన గెలుపుకు ముదిరాజుల పాత్ర మరువలేనిదని గుర్తు చేశారు.



ముదిరాజులను బీసీ డి నుండి బీసీఏలో మార్చుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలిపినట్లు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్నివిధాలుగా ఆదుకుంటామని గత ప్రభుత్వం ముదిరాజులను పట్టించుకోలేదన్నారు. సూరమ్మ ప్రాజెక్ట్ నిర్మాణ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజు సంఘ సభ్యులు గడీల్ల గంగప్రసాద్, లక్ష్మణ్, నరేందర్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, అజీమ్, తొట్ల అంజయ్య, హరిప్రసాద్, చెదలు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

– ఏబీవీపీ మెట్ పల్లి నగర కార్యదర్శి కాసిపాక అరవింద్

మెట్ పల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి) :
ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధింపులకు గురి చేస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ మెట్ పల్లి నగర కార్యదర్శి కాసిపాక అరవింద్ అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో ఒక్కొక్క విధంగా విద్యార్థుల నుండి అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో ల్యాబ్, కాలేజ్ డే అంటూ బలవంతంగా విద్యార్థుల నుండి డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. పరీక్షలు దగ్గర పడుతుండటంతో ఫీజులు కడితేనే హాల్ టికెట్లు ఇస్తామని కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆయన అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



# ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో ముందు సాగాలి....

టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్

జమ్మికుంట, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి):
రోడ్డు ప్రమాదంలో ద్విచ్రవాహనం అదుపుతప్పి తలకు గాయమైన వ్యక్తిని మానవతా దృక్పథంతో 108 కి కాల్ చేసి దగ్గరుండి చికిత్స కోసం టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ పంపించినట్లు తెలిపారు... ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి 8:30 గంటలకు తన వ్యక్తిగత పనులపై కరీంనగర్ వెళ్లి పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా జమ్మికుంట ఇంటికి వస్తుండగా రంగాపూర్ బస్టాండ్ సమీపంలో చెల్పూర్ గ్రామానికి చెందిన కాసిడి మల్లారెడ్డి అనే వ్యక్తి ద్విచ్రవాహనం అతి వేగంగా ప్రక్కన వెళ్తున్న వాహనాల్ని ఓవర్ టేక్ చేస్తూ వెళుండగా గుర్తు తెలియని ద్విచక్రవాహనంకు డీ కొని అక్కడికక్కడే పడి తలకు తీవ్ర గాయం అయి రక్త స్రావం అవుతుంటే గమనించి రోడ్డు మధ్యలో పడి ఉండి తలకు తీవ్ర రక్త స్రావం అవుతున్న వ్యక్తిని రోడ్డు ప్రక్కకు ఎత్తుకెళ్లి పడుకోబెట్టామని అన్నారు.. వారి కుటుంబ సభ్యులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలియజేసి,జమ్మికుంటకు చెందిన తన మిత్రులకు ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుపగా వారు వెంటనే 108 వాహనానికి ఫోన్ చేయగా 108 వాహనం చేరుకుని ఘటన స్థలం నుండి ప్రమాదానికి గురైన వ్యక్తిని దగ్గరుండి చికిత్స కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పంపించినట్లు తెలిపారు.. ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో రాత్రి సమయంలో ప్రమాదం జరిగిన వ్యక్తికి దగ్గరుండి చికిత్స నిమిత్తం సహాయం చేసిన అంబాల ప్రభకర్ ని పట్టణ ప్రజలు అభినందించారు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన క్రమంలో దగ్గరుండి వారికి వైద్య చికిత్స చేపించిన ఘనత అంబాల ప్రభాకర్ దాని కొనియాడారు..



## బహిరంగంగా మద్యం

# సిట్టింగులు...

రాత్రి అయితే చాలు పట్టణంలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న యువకులు..

## ఇదేంటని అడిగితే చాలు వారిపైకి దాడి చేస్తున్న వైనం..

## పట్టణంలో గల్లీల్లో తాగుతున్న మద్యాన్ని అరికట్టాలని ప్రజల విజ్ఞప్తి..

మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) :
మెట్ పల్లి పట్టణంతోపాటు జాతీయ రోడ్డుకు ఇరువైపులా బహిరంగ మద్యం సిట్టింగులు నడుస్తుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంకాలమైందంటే చాలు ప్రధాన రహదారిలోనీ కూడళ్ల వద్ద మందుబాబుల తాగుడు ఎక్కువ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో తినుబండారాల బండ్లు, సోడా బండ్లు, చిన్న చిన్న హోటల్లు, దాబాలు మద్యం ప్రియులకు అడ్డాలుగామారుతున్నాయి నిబంధనలకు వ్యతిరేకంగా పలు హోటలలో మధ్యమమ్ముతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు అంటి అంటనట్టు వ్యవహరించడం శోచనీయం. ఇదిలా ఉంటే పట్టణంలో పలు గల్లీల్లో పెద్దపెద్ద ఇండ్ల వద్ద కొందరు యువకులు కూర్చొని విలాసవంతంగా తాగుతూ ట్యూషన్లకు వెళ్లే విద్యార్థినిలను,మహిళలను, పోకిరి చేష్టలతో వేధిస్తున్నట్లు తెలిసింది. అంతేకాకుండా మహిళలు ప్రధాన రహదారులపై నడిచే వెళ్లడానికి జంకుతున్నారు. అంతేకాకుండా పట్టణంలోని మినీ స్టేడియంలో, చిన్నపిల్లల పార్కులో పట్టణ శివారు ప్రాంతంలోని వెంకటరావుపేట రోడ్డు వైపు ఉన్న 16 నెంబర్ జాతీయ రహదారి ఇరువైపులా గల కాలి స్థలంలో మద్యం సిటింగులు, విందులు నడుస్తుంటాయి. సమీపంలో గల



వైన్స్,హోటళ్ల నుంచి మందు ప్రియులకు అవసరమయ్యే వస్తువులను చిన్న పిల్లలు తీసుకువచ్చి ఇచ్చి టిప్పులను పొందుతుంటారు. మందు ప్రియులు తప్ప తాగినా మైకంలో తాగిన బాటళ్లను రోడ్డుపైకి విసిరివేయడంతో వాటిని తప్పించబోయి వాహనదారులు అదుపుతప్పి పడిపోయినట్లు గాయాల పాలవుతున్నారని తెలిసింది.

**రాత్రి అయితే చాలు పట్టణంలోని పలు గల్లీలో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న యువకులు..**

రాత్రి అయితే చాలు పట్టణంలోని పలు గల్లీలో యువకులు బిచ్చలవిడిగా మద్యం సేవిస్తూ రాత్రి రెండు అయినా గాని గల్లీల్లో ఇబ్బందులు చేస్తున్నట్లు సమాచారం.గల్లీల్లో పలువురు మహిళలు వారి ఇంటికి వెళ్లేటప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిసింది. అంతేకాకుండా ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో మహిళలు జంకుతున్నారు..

**ఇదేంటని మద్యం ప్రియులను ప్రశ్నిస్తే ప్రశ్నించే వారిపైకి మద్యం ప్రియుల దాడులు...**

పలువాడల్లో ఇళ్ల గద్దెల పైన కూర్చొని మద్యం సేవిస్తున్న వారిని మద్యం సేవించవద్దని వార్డు ప్రజలు అడుగుతుండగా మద్యం తాగేవారు దాడులకు ప్రయత్నిస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని పలు గల్లీల్లో విచ్చలవిడిగా మద్యం సేవిస్తున్న మద్యం ప్రియులను అరికట్టాలని పట్టణ ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.. పట్టణంలోని పలు గల్లీల్లో రాత్రి అయితే చాలు గల్లీల్లో ఉన్న పెద్ద పెద్ద ఇండ్ల వద్ద గద్దెల పైన కూర్చొని విచ్చలవిడిగా మద్యం సేవిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఇట్టి విషయంపై ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు అన్ని విధాలుగా పరిశీలించి గల్లీలో మద్యం సేవించకుండా గొడవలు కాకుండా అరికట్టాలని అధికారులను పలు వార్డుల ప్రజలు కోరుతున్నారు.

# తెరవే 8 వ రాష్ట్ర మహాసభల్లో పద్యకవి వెంకట్..

మెట్ పల్లి ప్రతినిది ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి) :
జగిత్యాల జిల్లా మెట్ పల్లి ,పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు,ప్రముఖపద్యకవి, వ్యాఖ్యాత బి.వెంకట్ హైదరాబాదులోని బషీర్ బాగులో గల ప్రెస్ క్లబ్ , ప్రజాకవి గద్దర్, ధిక్కార స్వరం నల్లెల రాజయ్య ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8 వ రాష్ట్ర మహాసభల్లో పాల్గొని వివిధ ప్రక్రియల సాహిత్యం పై సందేశమిచ్చారు.
తెలంగాణ అస్తిత్వము,తెలంగాణ సాహిత్యము నాడు, నేడు, తెలంగాణ ఉద్యమము నాడు నేడు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, సామాజిక సమస్యలు మొదలగు విషయాలపైచర్చించారు.జయ జయహే తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత,ప్రముఖకవి,లోకకవి అందెశ్రీ,, తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుల్లి వేంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రతినిధి నేరెళ్ళ హన్మంతు,సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి, డా. కె. శ్రీనివాస్, ప్రొ. జయదేవ్ తిరుమలరావు, జూకంటి జగన్నాథం, ప్రొ సూరేపల్లి సుజాత, జూపాక సుభద్ర, ఉందిరానారాయణ, గోపగానిరవీందర్,డా.సంగిశెట్టి శ్రీనివాస్ ,ప్రొ. కోదండరాం,కూకట్ల తిరుపతి, డా.సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, తదితర ముఖ్య అతిథులు పాల్గొని అమూల్యమైన సందేశాలను అందించారు.



# ముస్లింల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్లో సందేశం

కరీంనగర్ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు అభినందన సభ

కరీంనగర్ ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తెలంగాణ ప్రజల సబ్బండ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం దిశగా చర్యలు చేపడుతుందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో



నగరంలోని కమాన్ చౌరస్తా వద్ద పీకాక్ ఫ్రైడ్ రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ నూతనంగా గెలిచిన ఎమ్మెల్యేలు మంత్రుల ఆత్మీయ అభినందన సన్మాన సభ జేఏసీ కరీంనగర్ అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాలీద్ అధ్యక్షతన జరిగింది.
ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి అత్యవసర కారణాలవల్ల హాజరు కాలేకపోయినా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సభను ఉద్దేశించి ఫోన్లో తన సందేశాన్ని లైవ్ లో వినిపించారు.
నగరం లోడింగ్ మదీనా కాంప్లెక్స్ ప్రత్యేక ఉర్దూ డిఎస్సీ తెలంగాణ గురుకులాల్లో జేఎల్పి టిజిటి పోస్టుల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ను ఉర్దూ విభాగంలో తొలగించుట ఆస్తులను కాపాడటం ముస్లింలకు విద్య ఉద్యోగ రాజకీయపరమైన రంగాల్లో ప్రాధాన్యతను కల్పించడం వంటి పలు అంశాల్లో ఉన్నటువంటి సమస్యలను అధిగమించి పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు ఈ మేరకు ముస్లిం జేఏసీ ప్రతినిధులు సభకు హాజరైన మానకొండూరు ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు వినతి పత్రాలను అందజేశారు అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆత్మీయంగా సన్మానించారు సభకు హాజరు అయినటువంటి ముస్లిం ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలి వచ్చిన పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబూబకర్ ఖాళిద్ను ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫస్యుద్దీన్ నవాబ్ ను గజమాలతో ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి ఫియాస్ మొహియుద్దీన్, ముఫ్తి యునుస్ ఖాస్మి, మౌలానా అలీముద్దీన్ నిజామి, హాఫిజ్ రిజ్వాన్, కరీంనగర్ ఈద్గా మసీద్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రముఖ స్పెషల్ క్లాస్ ఆర్ అండ్ బి కాంట్రాక్టర్ కమాలుద్దీన్, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, అబ్దుల్ మతిన్, హఫీజుల్లాతోపాటు జేఏసీ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, సమద్ నవాబ్, ఖమరుద్దీన్, ఎండి తాజ్, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముస్లిం ప్రతినిధులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రిని కలిసిన జీఎంలు

రామగిరి, 25 (ప్రజాజ్యోతి) :
కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తమ్ ఖోడాభాయ్ రూపాలా ఆదివారం రామగిరి అతిథి గృహానికి వచ్చిన సందర్భంగా ఏ.పీ.ఏ జీ.ఎం కే.వెంకటేశ్వర్లు, ఇంచార్జీ ఆర్జీ–3 జీ.ఎం ఎన్. రాధాకృష్ణలు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. వారితో పాటు ఎస్ఓటు జీఎం జీ.రఘుపతి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీ నారాయణ తదితరులు ఉన్నారు.



# అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా...

మితిమీరి పోతున్న ఇసుక స్మగ్లర్ల ఆగడాలు..

మూలవాగులోనే సన్నాపు ఇసుకను జాలిపడుతున్న వైనం..

కోనరావుపేట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. మూలవాగును ఆనుకొని ఉన్న మండలంలోని నిమ్మపల్లి, వట్టిమల్ల, కొండాపూర్, వెంకట్రావుపేట, నిజామాబాద్, బావుసాయిపేట, మామిడిపల్లి, కనగర్తి,సుద్దాల గ్రామాల నుంచి ప్రతి రోజు ఆర్ధరాత్రి వేళ ఇసుకను అక్రమంగా తరలిస్తూ లక్షల రూపాయలు ప్రభుత్వ



ఆదాయానికి ఇసుక స్మగ్లర్లు గండి కొడుతున్నారు. అంతేకాకుండా కొందరు ఇసుక స్మగ్లర్లు మూలవాగులోనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చుకుని మోటార్ జాలి సహాయంతో ఇసుకను జాలి పట్టి, సన్నపు ఇసుకను సుమారు పదివేల రూపాయలకు ఒక్క ట్రిప్పును అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ,ఇసుక స్మగ్లర్ల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.ఇసుకను అక్రమంగా గ్రామాల్లోకి తరలిస్తోన్న క్రమంలో వాహనాలు అతి వేగంగా నడపుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు, ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాను ఆరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**వికుర్తి లచ్చయ్య రైతు..**

మా ఊరు నిమ్మపల్లి నాకు మూలవాగును అనుకొని మూడెకరాల పొలం ఉంది. నిత్యం ట్రాక్టర్లతో నా పొలం కిందనే ఉన్న ఇసుకను ఎత్తుకుపోతున్నరు. దీంతో బోర్లు ఎత్తిపోయి,వ్యవసాయ బావుల్లో నీళ్లు ఉండడం లేదు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలి



# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పిఎంకె ఫౌండేషన్.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం...

జమ్మికుంట, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఏం డి ముస్తఫా శనివారం రోజున అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న



పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుని కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయ%శీ% అందజేశారు. మృతి చెందిన వ్యక్తి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, తాటిగంటి వీరస్వామి, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, గండి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి


ఇల్లందు, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:
ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలలో పట్టభద్రులు మార్చి 14 లోపు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక ఏక్తా హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రులు ఓటు నమోదు ప్రక్రియ పూర్తయినప్పటికీ ఆయా



పట్టభద్రులు వారి సర్టిఫికెట్లతో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నేరుగా సమర్పించవచ్చన్నారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఇప్పటివరకు సుమారుగా 4 లక్షలకు పైగా పట్టభద్రులు వారి ఓటును నమోదు చేసుకోవడం జరిగిందని, మిగిలిన వారు సైతం త్వరితగతిన నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలను గెలిపిస్తే వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ కటకం పద్మావతి, జేకె శ్రీనివాస్ కడకంచి పద్మ, చీమల సుజాత, వాంకుడోత్ తార, నాయకులు సామల రవితేజ, దాస్యం ప్రమోద్ కుమార్, ఘాజీ, జబ్బార్, చాంద్ పాషా, కోటగిరి రాజేందర్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర

కల్లూరు ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని లక్ష్మీపురం(రాళ్ల బంజర ) మాజీ సర్పంచ్ ధనేకుల.జయమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదివారం పాల్గొని వారి చిత్రపటానికి పూలతో ఘన నివాళు లర్పించారు, అనంతరం కర్మకాండలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి వారి కుమారులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులైన నాగేశ్వరరావు( నాగయ్య) సుబ్బారావు లను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో



వారి వెంట కల్లూరు మండల జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, పార్టీ మండల నాయకులు లక్కినేని రఘు,మేకల కృష్ణ, కాటమనేని వెంకటేశ్వరరావు, మహమ్మద్ ఇస్మాయిల్,షేక్ కమ్లి, టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్,యువజన శాఖ మండలం అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,శ్రీరంగం మందపాటి. మాధవ రెడ్డి,కళ్యాణపు గోపాలరావు,బానోతు ప్రసాద్, భూక్య. రవీంద్ర, భూక్య శివ, సొసైటీ డైరెక్టర్ కోటిరెడ్డి, బానోతు కృష్ణ,సిహెచ్ కిరణ్ కుమార్,నాగిరెడ్డి,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ ముందు యువకులు హల్ చల్..

### సినిమా షూటింగ్ ను తలపించిన ఫైటింగ్
### కొందరు గాయాలు పాలైన పరిస్థితి
### పోలీసుల రంగ ప్రవేశంతో సద్దుమణిగిన వివాదం

చింతకాని,ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి :
ఒక వర్గం పెళ్ళికి..... మరో వర్గం ఉప్పలమ్మ తల్లి భోజనం శుభకార్యాలలో హాజరయ్యేందుకు నాగులువంచుకు వచ్చిన కొందరు యువకులు ఆ శుభకార్యాలకు వెళ్లే ముందు నాగులవంచ గ్రామ శివారులో ఉన్న సాయి కృష్ణ వైన్స్ దగ్గరకు వెళ్లి మద్యం సేవించి ఇరు వర్గాల సంబంధించిన యువకులు మద్యం





కొట్టి ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకొని కర్రలతో దాడి చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నాగులవంచ గ్రామ వైన్స్ ముందు ఆదివారం చోటుచేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల మేరకు బోనకల్లు మండలం చొప్పట్లపాలెం గ్రామానికి చెందిన కొందరు నాగులవంచలో శుభకార్యానికి హాజరవుతున్నటువంటి క్రమంలో అదే సమయంలో కొనిజర్ల గ్రామానికి బెస్త కులస్తులు కొందరు నాగలవంచలో ఉప్పులమ్మ తల్లి భోజనానికి హాజరయ్యేందుకు వచ్చారని దీంతో ఇరువు వర్గాలకు సంబంధించిన వారు గ్రామ శివారులో ఉన్నటువంటి సాయి కృష్ణ వైన్స్ దగ్గరకు మద్యం తాగటానికి వెళ్లారు ఈ వెళ్లినటువంటి క్రమంలో ఆ వర్గం వారికి ఈ వర్గం వారికి మాట మాటకు పెరిగి మద్యం ఫుల్ తాగటంతో ఇరువర్గాలక ఘర్షణకు తావిచ్చిందని ఈ ఇచ్చినటువంటి ఘర్షణలో ఇరువర్గల వాళ్ళు రాళ్లు కర్రలతో కొట్టుకున్న పరిస్థితి దాపురించిందని వారు తెలిపారు సినిమా షూటింగ్ తలపించేలా ఈ కొట్లాట జరగటంతో కొందరు యువకులు గాయపడ్డారు ఇట్టి సమాచారం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేయటంతో ఇరువర్గాల యువకులను చదరగొట్టి వివాదాన్ని సద్దు మనిగింది

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### విద్యుత్ నష్టాన్ని పూరించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి
### సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి ప్లాంట్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి
ప్రజలకు నాణ్యమైన విద్యుత్ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం వ్యవసాయ, మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కొత్తగూడెంలో సింగరేణి ఆధ్వర్యంలో 48 ఎకరాల్లో 56.76 కోట్ల రూపాయలతో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ పవర్ ప్యానల్ ఉత్పత్తి ప్లాంటును ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలకు క్వాలిటీ విద్యుత్ అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తికి





ఇందిరమ్మ రాజ్యంలో నీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు తెలిపారు. అందులో భాగంగానే ఇవాళ కొత్తగూడెం జిల్లా లో సింగరేణి వారు నిర్మించిన సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి ప్లాంట్ ను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భవిష్యత్ తరాల ప్రజలకు ఉన్న డిమాండ్కు అనుగుణంగా ప్రత్యామ్నాయ విద్యుత్ ఉత్పత్తిని చేస్తామన్నారు. రాష్ట్రంలో విద్యుత్ నష్టాలు పూరించేందుకు అందుబాటులో ఉన్న అన్ని ప్రత్యామ్నాయ మార్గాలపై మా ప్రభుత్వం దృష్టిపెడుతుందని అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు గ్రీన్ ఎనర్జీ పై దృష్టి పెట్టాయి. అతి తక్కువ ధరకే విద్యుత్ వినియోగదారులకు అందిస్తున్నారు మారుతున్న కాలమాన పరిస్థితులను అందిపుచ్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తుందని విద్యుత్ శక్తి అవసరాలు రోజు రోజుకు పెరిగిపోతున్న క్రమంలో, ఆ డిమాండ్కు అనుగుణంగా ప్రత్యామ్నాయంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచుకోవాలన్నారు. అందుకోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చేందుకు ఆదేశాలు జారీ చేశామని నూతన విద్యుత్ పాలసీ వచ్చిన తర్వాత పంప్ స్టోరేజ్ అనే నూతన విధానం ద్వారా సౌర శక్తితో నీటిని పైకి పంపించడం ద్వారా పగటిపూట సౌర శక్తితో నీటిని పైకి పంప్ చేసి సాయంత్రం పైనుంచి నీటిని కిందికి వదులుట ద్వారా టర్బైన్స్ నుండి జల విద్యుత్ ఉత్పత్తి చేయటం ప్రణాళిక పేర్కొన్నారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉండే విధంగా కార్యాచరణ రూపొందించడమే ఇందిరమ్మ రాజ్య ముఖ్య లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రేపు సాయంత్రం ఐదు గంటలకు సింగరేణి రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమాకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయునట్లు తెలిపారు. ఈనెల 27వ తేదీన చేవెళ్లలో జరుగు బహిరంగ సభ ద్వారా గృహ జ్యోతి, మహాలక్ష్మి గ్యారెంటీలను అమలుపరుచున్నట్లు, మార్చి నెల 200 లోపు యూనిట్లు వినియోగించిన అర్హులైన వారందరూ కరెంటు బిల్లు కట్ట అవసరం లేదని, త్వరలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించే పథకానికి శ్రీకారం చుడుతున్నామని ఈ సభ ద్వారా ప్రజలకు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం విద్యుత్ రంగం పైన ఆధారపడిందని. విద్యుత్ ఉత్పత్తికి ప్రత్యామ్నాయంగా ఉన్నటువంటి ప్రకృతి ప్రసాదించే సౌరశక్తి ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా కాలుష్య నివారణ ఉంటుందని ఆయన తెలిపారు. వ్యవసాయానికి ప్రభుత్వం ఇచ్చేటువంటి ఉచిత విద్యుత్ ని మొత్తం 30 లక్షల పంపుసెట్లు ఉన్నాయని వాటికి సోలార్ ప్లేట్లు అమర్చుట ద్వారా రైతులకు ఉచిత విద్యుత్తు ప్రకృతి ద్వారా అందుతుందని ప్రభుత్వానికి ఆదాయం మిగులుతుందని ఆ ఆదాయాన్ని విద్య వైద్యం సంక్షేమానికి ఉపయోగించుడి వల్ల రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. దీనిపై దృష్టి సారించాల్సిందిగా ఉప ముఖ్యమంత్రిని కోరారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమై, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, సింగరేణి సిఎండి బలరాం నాయక్, జిల్లా పరిషత్ చైర్స్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి నాయకులు, ప్రజాప్రతినిధులు, సింగరేణి డైరెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జీఓ నెం 3కి చట్టబద్దత కల్పించాలి: టిఎస్ ఏటిఎఫ్

ఇల్లందు, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి:
జీఓ నెం 3కి చట్టబద్దత కల్పించాలని టిఎస్ ఏటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాకుల రవిలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోవింద్



సెంటర్ లోని పెన్షనర్స్ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (టిఎస్ ఏటిఎఫ్) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ ఉపాధ్యాయులు జాతి హక్కులకై పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో టిఎస్ ఏటిఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ ఏరియా ఏజెన్సీలో ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధ్యాయ, ఉద్యోగ అవకాశాలు, ఉపాధ్యాయులకు ఏజెన్సీలో పదోన్నతులు కల్పించే విధంగా పటిష్టమైన జీఓ నెం. 3కి చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజన్సీ ప్రాంతాల్లో ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులకు నూతన పిఆర్సీ లో హెచ్ఆర్ఏ, ఏహెచ్ఆర్ఏ, ఎస్పిఏ వంటి ఏజెన్సీ అలవెన్సులు అధిక మొత్తంలో పెంచాలని కోరారు. ఆదివాసీ, గిరిజన సామాజిక వర్గం నుండి ఉద్యోగాలు చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీల అస్తిత్వ మనుగడ కోసం, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆదివాసీ గూడేలలో విస్తృతంగా పర్యటించి జాతి హక్కులను ఆదివాసీ ప్రజలకు హితబోధ చేసి జాతి హక్కుల కోసం ఉద్యమాల బాట పట్టించాలన్నారు. ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగులను జాగృతం చేయడం కోసం వచ్చే నెలలో టిఎస్ ఏటిఎఫ్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క ఆదివాసీ ఉపాధ్యాయుడు సహకరించి మహా సభలకు హాజయ్యేందుకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వాసం కుమార స్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి అంజయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉడతనూరి లింగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పీర్ల కృష్ణబాబు, మద్రిపల్లి విజయ్ భాస్కర్, రాష్ట్ర కార్యదర్శులు కుంజా కృష్ణ, కోరం సంతోష్ కుమార్, జిల్లా అధ్యక్షులు పాయం ఆనందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్ బాబు, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన భిక్షం, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గుల లక్ష్మయ్య, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కత్రాజు లింగుస్వామి, వివిధ జిల్లాల నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## అంకిత భావానికి దక్కిన గౌరవం

### ఐజేయు నేత రాంనారాయణ
### మీడియా అకాడమీ ఏర్పాటుపై ప్రెస్ క్లబ్లో అభినందన కార్యక్రమం

ఖమ్మం, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి
మీడియా అకాడమీ ఛైర్మన్ పదవి కె.శ్రీనివాసరెడ్డి కి ఇవ్వడం ఐదు దశాబ్దాలుగా జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వృత్తి నైపుణ్యానికి కృషి చేస్తున్న ఆయన అంకిత భావానికి దక్కిన గౌరవమని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.



రాంనారాయణ తెలిపారు. మీడియా అకాడమీ పూర్వపు ఆంధ్రప్రదేశ్ తొలి అధ్యక్షునిగా శ్రీనివాసరెడ్డి పని చేశారని మరోసారి ఆయనకు గౌరవం దక్కడం పట్ల యావత్ జర్నలిస్టు సమాజం హర్షం వెలిబుచ్చుతుందని ఆయన అన్నారు. ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రజాపక్షం సంపాదకులు కలివికోలను శ్రీనివాసరెడ్డిని మీడియా అకాడమీ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో టియుడబ్ల్యూజె (ఐజయు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.
టి యు డబ్ల్యూ జె ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షత న జరిగిన సభ లో రాంనారాయణ మాట్లాడుతూ సుదీర్ఘకాలం ఉద్యమంలో పనిచేసిన శ్రీనివాసరెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేకమైన అవగాహన ఉన్నదని ప్రభుత్వానికి, జర్నలిస్టులకు మధ్య వారధిగా పనిచేస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర సమాచార ప్రచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రాంనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంజిల్లా జర్నలిస్టు సమాజం శ్రీనివాసరెడ్డికి ప్రతి సందర్భంలోను అండగా నిలిచిందని ఈ సందర్భంగా రాంనారాయణ గుర్తు చేశారు. హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నైపుణ్య శిక్షణ తదితర విషయాలలో ఈ ప్రభుత్వం మరింత చేరువ కావాలని అందుకు ప్రెస్ అకాడమీ దోహదపడాలని రాంనారాయణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కార్యదర్శి ఎనుగు వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు ఎన్. వెంకట్రావు. ఖదీర్, నలజాల వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, నగర కార్యదర్శి చెడుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వై. మాధవరావు, మోహినుద్దీన్, నామ పురుషోత్తం, మేడి రమేష్, కళ్యాణ్, కె. వెంకటేశ్వర్లు, గణేష్, సుధాకర్, సత్యనారాయణ, మధులత, ఎపిఆర్వో వొల్లోజు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్కును కలిసిన సొసైటీ చైర్మన్ తుపాకుల.

ముదిగొండ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి)
ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు ఆదివారం హాజరైన రాష్ట్ర డిప్యూటీ సిఎం ఆర్థిక,విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కును ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన వనంవారికిష్టాపురం గ్రామ సమస్యలను భట్టి దృష్టికి తీసుకెళ్లారు.



## బిటిపిఎస్ గుత్తేదారుల్లో లోకల్ నాన్లోకల్ రచ్చ..

### రెండు గ్రూపులుగా చీలిన యాష్ కాంట్రాక్టర్లు
### ఎవరికివారు పార్కింగ్ యార్డ్లు పెట్టుకున్న వైనం
### పరిష్కారం చూపకుండా చోద్యం చూస్తున్న బిటిపిఎస్ అధికారులు

మణుగూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రజాజ్యోతి
భద్రాద్రి పవర్ ప్లాంట్ లో యాష్ ( బూడిద ) కాంట్రాక్టర్ల పంచాయతీ లోకల్ నాన్ లోకల్ గా మారింది. ప్లాంట్ ఎదురుగా గల స్థలం లీజుకు తీసుకొని ఓ కాంట్రాక్టర్ ట్యాంకర్ కు 50 రూపాయల చొప్పున వసూలు చేస్తుండడంతో అది నచ్చని కొందరు కాంట్రాక్టర్లు మరో స్థలాన్ని లీజుకు తీసుకొని కొత్త యార్డుకు తెరలేపారు. దీంతో మొన్నటి వరకు ఎవరికీ తెలియని తతంగమంతా చివరకు బిటిపిఎస్ అధికారుల వరకు చేరింది. పూర్తి వివరాల్లోకి వెళితే యాష్ అవసరాల కోసం కొన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు అనుమతులు పొందాయి. అయితే యాష్ కోసం వచ్చే ట్యాంకర్లకు పార్కింగ్ యాడ్ లేక ప్రధాన రహదారి పక్కనే పార్కింగ్ చేస్తుండడంతో పోలీసులు ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుందని జరిమానాలు వేయడం మొదలుపెట్టారు.





దీంతో ఓ వ్యక్తి ప్లాంట్ ఎదురుగా ఓ స్థలాన్ని లీజుకు తీసుకొని దానికి బిటిపిఎస్ అధికారుల అనుమతులు ఉన్నాయని నమ్మబలికి ట్యాంకర్ల డ్రైవర్ల నుండి ఒక్కో ట్యాంకర్ కు 50 రూపాయల చొప్పున వసూలు చేయడం మొదలుపెట్టారు. ఇప్పటివరకు రోజుకు 30 ట్యాంకర్లు చొప్పున అంచనా వేసుకున్న ఈ రెండు నెలల్లో ఎంత వసూలు అవుతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ సొమ్మంతా ఎవరికి చేరుతుంది.? ఎక్కడికి వెళ్తుందో లెక్కలు తేలని పరిస్థితి. అది నచ్చని కొందరు కాంట్రాక్టర్లు పార్కింగ్ చేయడానికి మీకు డబ్బులు ఇవ్వమంటూ వారే ఏకంగా మరో పార్కింగ్ యాడ్ లీజుకు తీసుకొని వారి ట్యాంకర్లను ఆ స్థలంలో పార్కింగ్ చేసుకుంటున్నారు. దీంతో కాంట్రాక్టర్ల మధ్య లోకల్, నాన్ లోకల్ అంటూ విభేదాలు ఏర్పడి రెండు వర్గాలుగా చీలిపోయారు. ఈ సమస్యకు పరిష్కారం చూపవలసిన అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. నిబంధనల ప్రకారం బూడిద ట్యాంకర్లు పార్కింగ్ చేసుకునేందుకు జెన్కో అధికారులే పార్కింగ్ యాడ్ కేటాయించాల్సి ఉంటుంది. కానీ వారు కాస్త పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ల మధ్య విభేదాలు ఏర్పడుతున్నాయి.

## మౌంట్ కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో భార్య భర్తల ధ్యాన వడకము

సత్తుపల్లి,ఫిబ్రవరి 26: ( ప్రజా జ్యోతి)
సత్తుపల్లి మౌంట్ కార్మెల్ చర్చి ఆవరణలో రెవరెండ్" ఫాదర్ గద్ద విజయభాస్కర్ (విన్సెంట్) ఆధ్వర్యంలో కుటుంబాల క్షేమమును కాంక్షిస్తూ దేవాది దేవుడు ఏర్పాటుచేసిన భార్యాభర్తల సంబంధం ప్రేమ పూర్వకంగా ఉండాలని ఆదివారం ధ్యాన వడకం ఏర్పాటు చేశారు. ఈ వడకం లో విజయవాడ విచారణ గురువులు రెవరెండ్" ఫాదర్ శాంతి రాజు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి చుట్టుపక్కల గ్రామాల దంపతులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థన అనంతరం భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సుపీరియర్ రెవరెండ్ ఫాదర్ కృపా చారి, సహాయక గురువులు జానేస్, కన్యక స్త్రీలు (సిస్టర్స్) ఆర్కెస్ట్రా బృందం, అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే లాస్య నందిత మరణం దురదృష్టకరం : కేటీఆర్

మల్కాజిగిరి, ఫిబ్రవరి 25, (ప్రజాజ్యోతి):
ఇటీవల రింగ్ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కుటుంబాన్ని ఆదివారం సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ పరామ ర్శించారు.



ఈ సందర్భం గా మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన తండ్రి సాయన్న మరణంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా విజయం సాధించిన లాస్య నందిత చిన్న వయస్సులోనే మరణిం చడం దురదృష్టకరమ న్నారు. కుటుంబ సభ్యు లు మరింత ధైర్యంగా ఉ ఒడాలన్నారు. బిఆర్ ఎస్ పార్టీ వారికి ఎల్ల వేళ లా అండగా నిలుస్తుంద ని భరోసానిచ్చారు. పరా మర్శించిన వారిలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో పాటు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపు..

మరిపెడ,ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులకు 54 రకాల పరీక్షలు చేసి హెల్త్ క్యాంపు ని నిర్వహించారు. ఆదివారం పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన ఈ



క్యాంపుకు ఆదర్శ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య హెల్త్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ రంగం కార్మికులకు 54 రకాల పరీక్షలు చేపట్టారు.హెల్త్ క్యాంపుకు జిల్లా కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ ఉపేందర్, డాక్టర్లు ఓరుగంటి రూప, వైద్య సిబ్బంది శిరీష స్వప్న బాసు మంగీలాల్ మహేష్. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వలస కార్మిక సంఘం నాయకులు బొడ్డు వెంకన్న,మండల సహాయ కార్యదర్శి దేవరశెట్టి కృష్ణ, నాయకులు లింగన్న, బిక్షం, కావుండ్ల వెంకన్న, బెల్లం పాపయ్య, జిన్న నాగయ్య, జినక రామ్మూర్తి, సైదులు తదితరులు ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఆధ్యాత్మిక చైతన్యం కల్పిస్తాం

**-గొర్రె చిట్టిబాబు డీ.హెచ్.పీ. కార్యనిర్వాహక్**
**-సనాతన మహిళాశక్తి ఆధ్వర్యంలో ఇంటింటికీ మేడారం దేవతల బంగారం పంపిణీ**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి ):
దైవం ముందు అందరూ సమానులేనని ఆదివాసుల ఆరాధ్య మూర్తులు, కోట్లాదిమంది భక్తుల కొంగుబంగారమైన శ్రీశ్రీ సమ్మక్క సారలమ్మల స్ఫూర్తితో ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందింపజేస్తామని దళిత హిందూ పరిషత్ కార్యనిర్వాహక్ గొర్రె చిట్టిబాబు తెలిపారు. ఆదివారం జిల్లా



కేంద్రంలో సనాతన మహిళా శక్తి, డీ.హెచ్.పీ ఆధ్వర్యంలో ఇంటింటికీ మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలు, అమ్మవార్ల బంగారం, పసుపు కుంకుమలు, ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క సారక్కలు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకలని, సమాజం శాంతి సౌఖ్యాలతో ఉండాలని అన్ని వర్గాల్లో భక్తి భావనలు పెంపొందించేందుకు డీ.హెచ్.పీ, సనాతన మహిళా శక్తి సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్య క్రమాలు చేపడుతుందని తెలిపారు. అట్టడుగు వర్గాలతో పాటు అన్ని వర్గాల్లో భక్తి భావానలను పెంపొందించేందుకు, మానవ సేవే మాధవ సేవగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. హనుమంతునిగడ్డ, మందుల బజార్, వేణుగోపాల స్వామి గుడి ప్రాంతాలలో మేడారం సమ్మక్క, సారలమ్మ బంగారం, పసుపు కుంకుమల ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి భాధ్యురాలు శ్రీలత, సునీతసారంగపాణి, సనాతనమహిళాశక్తి జిల్లా అధ్యక్షురాలు కుక్కెముడి సైలమ్మ, డీ.హెచ్.పీ జిల్లా కార్యదర్శి లింగంపల్లి సుగుణ, నెమ్మది భారతమ్మ, పాల్గొన్నారు.

# పరిమిత.. భరోసా!!

మొదటిపేజీ తరువాయి..

అధికారులు ఢిల్లీలోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్'ను సంప్రదించారు.

**ఉపగ్రహ చిత్రాల ద్వారా సాగు, బీడు భూములను గుర్తించి..!**
ఆ వివరాల ఆధారంగా రైతు పెట్టుబడి సాయానికి పరిమితులు విధించనున్నారు. దీనిపై మార్గదర్శకాలను రూపొందించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ఆధారంగా వచ్చే వానాకాలం సీజన్ నుంచి కొత్త మార్గదర్శకాల ప్రకారం రైతుభరోసా అమలులోకి రానుంది.

**ఇచ్చే మొత్తం పెంచి 90% మందికే ఇచ్చి..?**
రైతుబంధు పథకం 2018 వానాకాలం సీజన్ నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. మొదట్లో ప్రతీ సీజన్‌కు ఎకరాకు రూ.4 వేల చొప్పున రైతులందరికీ ఇచ్చారు. ఇలా ఏడాదిలో రెండు సీజన్లకు కలిపి ఎకరానికి రూ.8 వేల చొప్పున అందేవి. తర్వాత ఈ సొమ్మును ప్రభుత్వం సీజన్‌కు రూ.5 వేల చొప్పున ఏడాదికి రూ. 10 వేలు చేసింది. అంటే రెండు సీజన్లు కలిపి 1.52 కోట్ల ఎకరాలకు చెందిన 68.99 లక్షల మంది రైతులకు ఏటా సుమారు రూ.15,250 కోట్లు అందజేశారు.

**కాంగ్రెస్ రైతు భరోసా..!**
కాంగ్రెస్ సర్కారు రైతుభరోసా కింద ఎకరాకు ఏటా రూ.15 వేలు ఇస్తామని ప్రకటించింది. ఈ లెక్కన 1.52 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.22,800 కోట్లు అవుతుంది. అలాకాకుండా ఐదెకరాలలోపు భూమి ఉన్న రైతులనే పరిగణనలోకి తీసుకుంటే.. పెట్టుబడి సాయం అందుకుంటున్న రైతుల్లో వారు 62.34 లక్షల మంది ఉన్నారు. అంటే.. మొత్తం లబ్దిదారుల్లో 90.36 శాతం.వీరికి మాత్రమే రైతుభరోసా పరిమితం చేయాలనుకుంటే.. రూ. 15వేల కోట్లు ఇస్తే సరిపోతుందని అంచనా. దీనివల్ల గత ప్రభుత్వం కన్నా రూ.5 వేలు ఎక్కువ ఇచ్చినట్టు ఉంటుందని.. అదే సమయంలో ఏటా ఇచ్చే మొత్తంలో పెద్దగా మార్పు ఉండదని అధికార వర్గాలు చెప్తున్నాయి. పైగా రూ. 7,800 కోట్లు ఆదా చేసుకోవచ్చని అంటున్నాయి. ఇప్పటికే అంచనాల ఘనంగాలు వేస్తున్నాయి.



## శ్రీపాద రావు జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం

తొర్రూరు, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి )
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు.



మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని అధికారికంగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తూ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ శ్రీపాదరావు అజాతశత్రువుగా రాజకీయాలకు వన్నెతెచ్చాడని, రాజకీయాలు ఎంతోమందికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడని కొనియాడారు. మార్చి 2 తేదిన ఆయన జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని తెలిపారు. 1983 నుంచి మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశాడని, ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్ గా పనిచేసి పదవికి వన్నెతెచ్చాడని పేర్కొన్నారు. ఆ మహానుభావుని జయంతిని అధికారికంగా నిర్వహించడం కారణమని, దానికి చొరవ చూపిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అంతేనా శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించడంలో కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు అర్కం వేణుగోపాల్, తోట నీలిమలకు కృతజ్ఞతలు తెలిపారు. దాంతోపాటు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం గర్వకారణమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడడం శుభ పరిణామమని, వివిధ ఆలయాల్లోని అర్చకులకు ధూప దీప నైవేద్యం పథకం కింద వేతనాలు మంజూరు చేయడం స్వాగతించదగిందన్నారు. విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు. దేవాలయ భూములను పరిరక్షించాలని, వాటికి హద్దులు నిర్ణయించాలని కోరారు. ఇనాం భూములను అర్చకుల పేర పట్టాలు ఇప్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు, ప్రతినిధులు ఏడు నూతుల సుధీర్, అలహరి శ్యాంసుందర్, వెన్నప్ప మోహన్ శర్మ, కృష్ణ, అడ్లూరి రాంబాబు , గోవర్ధనం రాము తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ బరిలో అయ్యగారిపల్లి వాసి...

- భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు
- సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ బంజారా రత్న అవార్డు అందజేత
- ఢిల్లీ నుంచి గల్లీ వరకు వినిపిస్తున్న భూక్య శోభన్ బాబు పేరు
- కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పెద్దల పరిశీలనలో భూక్య శోభన్ బాబు

ఇనుగుర్తి ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి):
మహబూబాబాద్ పార్లమెంట్ నుండి అనేక మంది సీట్లు ఆశిస్తున్న ఓ యువనేత పేరు హాట్ టాఫిగా నిలుస్తుంది.ఢిల్లీ నుంచి మానుకోట గల్లీ వరకు ప్రజల నోళ్లలో నాలుతున్న ఆ యువనేత పేరే భూక్య శోభన్ బాబు.కాంగ్రెస్ వర్గాలలో ప్రస్తుతం చర్చలలో ఉ న్న భూక్య శోభన్ బాబు మహబూబాబాద్ కు స్థానికుడు,పక్కా లోకల్ ఆమ్ ఆద్మీ పార్టీకి,తెలంగాణ కోశాధికారి,రెండు యెల్లుగా యాప్ లో చూరుకైన నేత.37ఎల్ల వయస్సులోనే వ్యాపార వెత్తగా గుర్తింపు తెచ్చుకున్నాడు.భూక్య శోభన్ బాబు బలమైన కుటుంబ నేపథ్యం బలగం ఉన్న మాస్ లీడర్ కూడా మానుకోట పార్లమెంట్ సీటుకు పోటి పడుతున్న కాంగ్రెస్ నేతలతో పాటు భూక్య శోభన్ బాబు పేరు సైతం హైద్రాబాద్ లోను,హస్తినలోను గట్టి సౌండ్ ఇస్తుందని చెబుతున్నారు.కాంగ్రెస్ లో చేరి ఎంపిగా పోటి చేస్తానని,ఢిల్లీ కాంగ్రెస్ సర్కిల్ లో చక్కెర్లు కోడుతుందటా,ఆమ్ ఆద్మీ నేతగా మానుకోట లో డోర్ టు డోర్ ప్రచారం చేశారు.లోక్ సభ పరిధిలోని అనేక పరిచయాలు ఉన్నాయి.జిల్లా రాష్ట్రస్థాయి లోనే కాదు,ఢిల్లీ కాంగ్రెస్ నేతలలోను సన్నిహిత సంబంధాలు ఉన్న నాయకుడు.కాంగ్రెస్ పార్టీ ఎంపి సీటు కోసం దాదాపు నలబై మంది దరఖాస్తు చేసుకున్నారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికలకు మరింత ప్రతిష్టాత్మకంగా భావిస్తుందటంతో గెలుపు గుర్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది.మహబూబాబాద్ ఎస్టీ నియోజకవర్గం అయిన,కాంగ్రెస్ నిర్దేశించిన అన్ని పార మిటర్స్ కు భూక్య శోభన్ బాబు సరిపోతున్నట్లు రిపోర్ట్స్ వెల్లినట్లు సమాచారం.సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత తిరిగి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటి చేసే అవకాశం ఉంది.కాని ఆమెకు సొంత పార్టీ నేతలతోనే పోసగని పరిస్థితి,మాజీ ఎమ్మెల్యే తో గత ఐద్దెల్ల కాలంలో ఎలాంటి గోడవలు జరిగాయో అంతా చూశారు.బిజెపి పార్టీ నుండి హుస్సేన్ నాయక్ బరిలో ఉ ంటారని ప్రచారం సాగుతుంది.ఇలా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులను పరిగణనలోకి తీసుకున్న తరువాత తమ దగ్గరికి వచ్చిన అప్లికేషన్ లను,కాంగ్రెస్ పార్టీ పరిశీలించిందట వాటి అన్నింటి కంటే పార్టీ నిర్వహించిన సర్వేల ద్వారా అందిన సర్వేలో భూక్య శోభన్ బాబు బయోడేటా మరింత మెరుగ్గా ఉందని కాంగ్రెస్ పార్టీ పెద్దలు భావిస్తున్నారట,అందుకే శోభన్ బాబు ను కాంగ్రెస్ పార్టీలో చేర్పించెందుకు తెరవెనుక జోరుగా ప్రయత్నాలు సాగుతున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంలో లోక్ సభ ఎన్నికల ఇంచార్జ్ గా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు సమాచారం.ఇక శోభన్ బాబు బయోడేటా విషయానికి వెలితే ఉ



స్మానియా క్యాంపస్ లో ఇంజనీరింగ్ పట్టా తీసుకున్నాడు.బెంగళూర్ లోని ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ సైన్స్ లో మాస్టర్ ఆఫ్ సైన్స్ చేసిన విద్య వంతుడు.ఇప్పుడు భూక్య శోభన్ బాబుకు కలిసి వస్తాయని చెబుతున్నారు.ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో వ్యాపార మెలుకోలు నేర్చుకున్నారు.మూడెల్ల పాటు ఐబిఎంలో సాఫ్ట్ వేర్ గా పనిచేశాడు.తరువాత ఒక కంపెనీ పెట్టి తక్కువ సమయంలో సక్సెస్ సాదించారు.వ్యాపార వెత్తగా స్థిరపడ్డ భూక్య శోభన్ బాబు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు.వ్యాపార వేత్తగా గిరిజన యువతను వ్యాపార వేత్తగా తీర్చిదిద్దేందుకు స్థానికంగా మంచి పేరు సంపాదించుకున్నారు.స్కూల్ పిల్లలను మోటివేట్ చేయడానికి ఇన్ ఫ్యాక్ట్ అనే బ్యానర్ పై చెప్పటిన కార్యక్రమాలు చాలా పాపులర్ అయ్యాయి.కోవిడ్ సమయంలో లక్షలాది మందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సేవలకు గుర్తింపుగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ నుండి బంజార రత్న అవార్డు తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.ప్రజలకు సేవ చేయాలి,వారిని ఆదుకోవాలి అనే తపన లోక్ సభ ప్రజల్లో ఆయనకు చేరువ చేసింది.ఇవ్వని కాంగ్రెస్ అభ్యర్థిగా భూక్య శోభన్ బాబుకు కలిసి వచ్చే అవకాశం ఉ ంది.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో యువతను ప్రోత్సహిస్తున్నారు.అసెంబ్లీ ఎన్నికలో అనేక మంది యంగ్ స్టార్ కు సీటు ఇచ్చారు.గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు.పార్టీలో అనేక మంది సీనియర్లు ఉన్నపటికి ఈ మధ్య ఎమ్మెల్సీ,రాజ్యసభ ఎంపికలో పద్దతి చూశాకా అందరికీ క్లారిటీ వస్తుంది.జన్నాల్లో గుర్తింపు,చూరుకుతనం,వివాద రహితుడైన లీడర్ చిక్కుతే వదులుకునేటట్లు లేదు కాంగ్రెస్ నాయకత్వం.భూక్య శోభన్ బాబు విషయంలో అదే జరుగుతుందని రాజకీయలకు సరికొత్త అడుగులు పడుతాయని అందరు విశ్వషిస్తున్నారు

## అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మూడోసారి నరేంద్ర మోడీని ప్రధానిగా అవకాశం కల్పించాలి

బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీకి అవకాశం కల్పించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి అన్నారు.విజయసంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, క్లస్టర్ ఇంచార్జ్ కుమారి బంగారు శృతి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో కేంద్ర మంత్రులు, వారి వ్యక్తిగత సిబ్బంది మరియు బ్యూరో క్రాట్స్ పైన



కానీ ఒక్క అవినీతి ఆరోపణలేని స్వచ్ఛమైన పాలన సాధ్యమైందని పేర్కొన్నారు.వనపర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ కొరకు ప్రధాని మోడీ డోర్నకల్ నుండి గద్వాల్ వరకు రైల్వే లైన్ సర్వే కోసమై రూ.703 కోట్ల నిధులు విడుదల చేశారని, రూ.5530 కోట్ల నిధులతో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి కాబోతున్నదని అన్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంటులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్,కొల్లాపూర్ లో ఆసియా ఖండంలోనే మొట్టమొదటి కేబుల్ బ్రిడ్జి సోమశిల టూ సిద్దేశ్వరం వరకు కేంద్ర ప్రభుత్వం నిర్మించబోతున్నదన్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించనున్నదని,రీజనల్ రైల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సర్వే చేపట్టిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నాలుగు పార్లమెంటు సభ్యులు గెలిస్తే రూ.9 లక్షల కోట్ల కేంద్ర నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 17 బిజెపి ఎంపీలు గెలిస్తే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలంతా ఆలోచించాలన్నారు.ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని కావడానికి మద్దతుగా నిలబడాలని, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.పాత్రికేయ సమావేశంలో యాత్ర ఇంచార్జ్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి,పార్లమెంట్ ప్రబారి ఎడ్ల అశోక్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి%డ% వనపర్తి యాత్ర ప్రముఖ్ బి. శ్రీశైలం, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి,ఏ. సీతారాములు,బి. కుమారస్వామి,జిల్లా అధికార ప్రతినిధి%డ% మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు సూగురు రాములు, రాయన్న సాగర్, జిల్లా నాయకులు బోయెల్ల రాము, వెంకటేష్ నాయుడు,ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):
పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరైన సిసి రహదారి నిర్మాణాన్ని ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు.పామిరెడ్డిపల్లి గ్రామంలో మొత్తం ఐదు స్థానాలలో 600 మీటర్ల పొడవున నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.23 లక్షల నిధులు మంజూరయ్యాయని, రహదారి నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్,ఎంపీటీసీ ఇందిరమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య, తిక్కన్న,గ్రామ నాయకులు శ్రీశైలం యాదవ్, రఘు,రామకృష్ణ రెడ్డి,నరేష్,చందు, మైబు, షౌకత్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షాదిఖానా ను ఉపయోగంలోకి తెద్దాం : ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి బ్యూరో )
షాదిఖానా ను ఉపయోగంలోకి తెద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రం లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో



1999 వ సంవత్సరం నిర్మాణం చేసిన ఉర్దూ గర్ /షాదీఖానా ఫంక్షన్ హాల్ ను ఆది వారం ఎమ్మెల్యే ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండు మరియు మైనారిటీ నాయకులతో కలిసి షాదిఖానను పరిశీలించారు. షాదిఖానా శిథిలావస్థలకు గల కారణాలను ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండును అడిగి తెలుసుకున్నారు. షాదిఖానా ప్రారంభించిన కొన్ని సంవత్సరములు నిర్విరామంగా ఎందరికో ఉ పయోగపడిందని కొన్ని కారణాల చేత షాదిఖానాను మైనారిటీ విద్యాసంస్థ కోసం ఉపయోగించుకునేందుకు మైనారిటీ స్కూల్ ను ఈ యొక్క షాదీఖానా లో నిర్వహించడం జరిగిందని, రెండు మూడు సంవత్సరాల తర్వాత ఇక్కడ నిర్వహిస్తున్న మైనార్టీ స్కూల్ ను ప్రైవేటు భవనంలోకి మార్చడం చేత అప్పటినుంచి ఇది నిరుపయోగంగా మారిపోయి, పర్యవేక్షణ లోపం చేత షాదిఖానా శిథిలావస్థకు చేరిందని ఆయన తెలిపారు. పట్టణం నడిబొట్టున ఉన్నటువంటి ఈ షాదీఖానాను అన్ని రకాలుగా రిపేర్ చేసి మళ్లీ ప్రాచుర్యంలోకి తెస్తే ఎందరికో పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే కు పలువురు మైనారిటీ నాయకులు వివరించారు. పట్టణంలో నడిబొడ్డున ఉన్న షాదీఖానాను నిరుపయోగంగా ఉంచడం శోచనీయం అని ఎమ్మెల్యే అన్నారు. ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలేదు అని ఆయన జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని ప్రశ్నించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలంగా ఉన్న షాదీఖానాను వాడుకలోకి తీసుకువస్తే పేదలకు ఉపయోగపడే విధంగా ఉంటుంది కదా అని ఎమ్మెల్యే ఎస్సీ సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. మంచి ప్రణాళిక లు సిద్ధం చేసి షాదీఖానాను రిపేరు చేసి అన్ని వసతులతో ఏర్పాటు చేసుకుందామని, పేదలకు ఉపయోగపడే విధంగా వినియోగం లోకి తెద్దాం అని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండు, మైనారిటీ నాయకులు అవాజ్ బీన్ అహ్మద్, జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సాదుల్లా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, హనీఫ్ అహ్మద్, షోయబ్ అలి తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967